


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 27 జూన్ 2025

పేజీలు 14




చిత్తశుద్ధితో ప్రజా సమస్యల

**పరిష్కారానికి చొరవ చూపాలి**

శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి

05



**గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు..**

డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి


08




**రోడ్డుకు అడ్డంగా వేసిన మెట్లు తొలగింపు**

: మున్సిపల్ అధికారులు

08



# స్త్రీ నిధి రుణాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలి

- రుణం తీసుకున్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా చెల్లించాలి
- స్త్రీ నిధి రుణాల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- సంక్షేమ పథకాలపై ఎగతాలి చేసిన నోళ్లు ఇప్పుడు మూసుకుంటున్నాయి

**కూటమి ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి రుణాలను ప్రతి ఒక్క సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. చెన్నేకొత్తపల్లి మండలకేంద్రంలో స్త్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.**

మండలంలోని 198 మహిళా స్వయం సహాయక సంఘాలలోని 441మంది సభ్యులకు 4.38కోట్ల స్త్రీనిధి ఋణాలు పంపిణీ చేశారు.

02

**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్**

మహిళలతో మాట్లాడి రుణాల ద్వారా ఎలా ఉపాధి పొందుతున్నారన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు కనీసం ఇంటి అవసరాలకు కూడా... తమ భర్తల మీద ఆధారపడేవారని అయితే ఇప్పుడు వారే ఆర్థిక అభివృద్ధి సాధించి భర్తలు కూడా వారిపై ఆధారపడే స్థాయికి వచ్చారన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ప్రతి మహిళ తీసుకున్న రుణానికి క్రమం తప్పకుండా కంతులు చెల్లించాలని సూచించారు. మహిళలకు ఈ ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తోం దని ఎమ్మెల్యే సునీత అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు



65 సంవత్సరాలుపై బడిన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే

# రేషన్ పంపిణీ చేయాలి

## ప్రతి నెల 26 నుంచి 30వ తేదీ లోపు పంపిణీ పూర్తి చేయాలి

**కామారుపల్లి గ్రామంలో వృద్ధుల ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందజేసిన జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని కామారుపల్లి గ్రామంలో 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని, కార్డుదారురాలికి రేషన్ సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2లో



సుపరిపాలనలో

# ప్రజా సంక్షేమానికి మరింత కృషి

- ప్రజల ఆశయాలకు అనుగుణం గానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్
- 20వ వార్డులో మన ఇంటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాభివృద్ధి ధ్యేయం గా ఏడాదిగా సు పరిపాలన కొనసాగిస్తున్నారని.. ప్రతి కుటుంబాని కి సూపర్ సిక్స్ హామీల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతోందని

మిగతా 04



తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు లబ్ధిదారులు దూరం

# జాయింట్ ఎల్‌పిఎంతో నష్టం

**గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేలో సర్వే అధికారులు లోప భూయిష్టంగా ఉమ్మడి ఎల్‌పిఎం లు కేటాయించడంతో నూతన ప్రభుత్వం అందజేసిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు తీవ్ర నష్టం వాటిల్లింది.**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఉమ్మడిగా కేటాయించిన భూమి.. ఆయా భూముల రైతులందరికీ ఉమ్మడి ఎల్ పి ఎంతో ఉన్న భూమి ఎంత చూపడంతో లబ్ధిదారులందరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకానికి అర్హత కోల్పోతున్నారు. లబ్ధిదారులు అనేకసార్లు మండల స్థాయిలో అర్జీలు సమర్పించినా స్పందించడం లేదని.. జిల్లా గ్రీవెన్స్ కార్యక్రమాలలో ఫిర్యాదు చేసినప్పుడు వాస్తవ నివేదికలకు బదులుగా అర్జీదారులకు తెలియకుండా తప్పుడు నివేదికలతో అర్జీలను క్లోజ్ చేస్తూ భూ రైతులకు తీవ్ర నష్టం చేయకురుస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. చేయి తడిపిన వారికి అనుకూలంగా భూమిపై హక్కులు లేకుండా అదనంగా ఆన్లైన్ చేయడం, సంబంధం లేకుండానే ఉమ్మడి ఎల్‌పిఎం.లు కేటాయించి.. కంచే చేను

మిగతా 02



అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం,

# అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాల నందు కళాశాల విద్యార్థులకు మార్గద్ర వ్యాల వల్ల కలిగే అనర్ధాలను నష్టాలను తెలుపుటకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ అయిన గౌరవ సబ్ జడ్జి శ్రీ రాజశేఖర్ గారు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గౌరవ సబ్ జడ్జి గారు మాట్లాడుతూ విద్యార్థుల పై మాళకద్రవ్యాల ప్రభావం గురించి వివరిస్తూ చట్టంలో విధించే శిక్షలపై వారికి అవగాహన కల్పించారు అలాగే విద్యార్థులను మరకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.

మిగతా 03

## ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ప్రిన్సిపాల్ గా డిజె బి రవీంద్ర కుమార్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ నూతన ప్రిన్సిపల్ ( ఎఫ్ ఏ సి ) గా డిజెబి రవీంద్ర కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎల్. నాగరాజు కర్నూలు ప్రభుత్వ పారిశ్రామిక సంస్థకు బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపల్ డిజె బి రవీంద్ర కుమార్ కు పారిశ్రామిక సంస్థ శిక్షకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యత పెంచే దిశగా చర్యలు చేపడతానని ప్రిన్సిపల్ డిజె బి రవీంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక సంస్థ శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 65 సంవత్సరాలుపై బడిన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈనెల 26వ తేదీ నుంచి 30వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలని ఆదేశించారు. 65 సంవత్సరాల పైబడిన వారు, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారు ఎవరు కూడా ఎఫ్.పి షాపు వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. ఎవరికి సంబంధించిన వారి బియ్యం, చక్కెరలాంటి రేషన్ సరుకులు వారి ఇంటి వద్దకే వెళ్లి చేర్చాలన్నారు. ఈ సందర్భంగా 65 సంవత్సరాల పైబడి ఉంది కాబట్టి మీరు షాపుకు వెళ్లాల్సిన అవసరం లేదు, ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇస్తారు, ఈ విషయం మీకు తెలియజేశారా అంటూ రేషన్ కార్డుదారురాలు నారాయణమ్మను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బియ్యం నాణ్యత బాగుందా, బియ్యంతో ఏం చేస్తారు? అన్నం వండుకుంటారా, అంటూ పలు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చే 2.5 కిలోమీటర్ల రోడ్డును 16 లక్షల రూపాయలతో డిఎంఎఫ్ ఫండ్స్ కింద మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని తహసీల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మోహన్ రావు, ఎఫ్.పి షాపు డీలర్ యమున, ఆర్ఐ సందీప్, విఆర్ఓ రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి రుణాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉన్న అందరికీ 15వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఈ పథకం ఇంకా ఎవరికైనా రాకపోతే.. అందుకు గల కారణాలు కనుక్కోవాల్సిన బాధ్యత టిడిపి నాయకులు తీసుకోవాలన్నారు. వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూడాలన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. నిన్నటి వరకు నీకు 15 వేలు, 15వేలు అని ఎగతాళి చేసిన వారి నోళ్లు ఇప్పుడు మూసుకుంటున్నాయన్నారు. ఎవరైనా ఇంకా దీని గురించి మాట్లాడితే మహిళలు నిలదీయాలన్నారు. మహిళలు తమ పిల్లల మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలని... వారు చదివే చదువు, వారి ప్రవర్తన, కదలికల గురించి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## విద్యార్థి మిత్ర కిట్లను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు సాయి



కూడేరు మేజర్ న్యూస్: సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ లో భాగంగా టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, డిక్షనరీస్, బ్యాగ్స్, బెల్టు,యూనిఫామ్, షూ, సాక్స్ మొత్తం విద్యార్థిని విద్యా ర్థులకు 7 వస్తువులు ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ఎన్డీఏ కుటిమి ప్రభుత్వం సరఫరా చేసింది. విద్యార్థి మిత్ర కిట్ లోని వస్తువులు అన్ని పాఠశాలల్లోని విద్యార్థులందరికీ మొత్తం కిట్లు అందజేశారా లేదా అనే విషయాన్ని కూడేరు మండలంలోని గోటుకూరు ప్రాథమికోన్నత పాఠశాలను స్టేట్ అబ్జర్వర్ సాయి సందర్శించారు. సందర్శన లో భాగంగా పాఠశాలలోని విద్యార్థులను అడిగి విద్యార్థి మిత్ర వస్తువులు అందరికీ అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలందరూ అన్ని వస్తువులు అందాయని తెలియజేశారు. దీంతో స్టైల్ స్టేట్ అబ్జర్వర్ సాయి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు మహ మ్మద్ గౌస్, సాయికృష్ణలు పాఠశాల, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





## నకిలీ ఉత్పత్తులపై విజిలెన్స్ అధికారుల దాడులు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో కల్తీ ప్రాజెక్టు అమ్ముతున్న వారిపై కేసులను నమోదు చేసి వారి వద్ద నుంచి లక్ష 40 వేల విలువ గల నకిలీ ప్రాడేక్టులను స్వాధీనం చేసుకున్నారు విజిలెన్స్ అధికారులు. అనంతపురం పాతూరులో మూడు హెూల్సేల్ షాపులలో నకిలీ ప్రాజెక్టులను స్వాధీనం చేసుకున్నారు నకిలీ ప్రాజెక్టులు తయారు చేసిన నకిలీడు ప్రాజెక్టులు అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలియజేశారు వారిపై కేసులను నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలియజేశారు. వినియోగదారులు ప్రతిరోజు గుడ్ నైట్ లిక్విడ్ ఎయిర్టెల్ వాషింగ్ పౌడర్ టైడ్ వాషింగ్ పౌడర్లు ముఖ్యంగా అనంతపు రం నగరంలో నకిలీలను తయారుచేసి అమ్ముతున్నట్లు మీరు విచారణలో తేలిందని అధికారులు తెలియజేశారు ఈ ప్రోడక్ట్ లపై పూర్తిస్థాయిలో అవగాహన తీసుకుని నియోగదారులు కొనుకోవాలని సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్పీ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. విజిలెన్స్ ఎస్పి వై.బి.పి.టి.ఎ. ప్రసాద్ ఆదేశాల మేరకు, విజిలెన్స్, ఎన్ఫోర్స్ మెంట్ డివైఎస్పీ నాగభూషణం, సి.ఐలు, జమాల్ బాషా, శ్రీనివాస్, ఏవో వాసు ప్రకాష్. విజిలెన్స్ అధికారులు తూనికలు కొలతల శాఖ అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారులు, హిందూస్తాన్ యూనిలివర్ లిమిటెడ్ వారి సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

## జాయింట్ ఎల్పిఎంతో నష్టం

▸▸ మొదటి పేజీ తరువాయి

మేసినట్లు సమస్యను జఠలం చేసి రైతులను, రైతులకందె సంక్షేమ పథకాలను అందకుండా పోవడంలో సర్వే అధికారుల పాత్ర పూర్తిస్థాయిలో ఉందని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవుడు వరమిచ్చినా. పూజారి అడ్డుకున్న విధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సర్వే, భూమి కొలతల అధికారులు అడ్డుకుంటున్నారని.. అర్హులైన లబ్ధిదారులకు అందకుండా పోతున్నాయని పలువురు వాపోతున్నారు. వారిలో ఒకరైన విజిల్ బ్లోయర్ డైరెక్టర్గా ఆన్లైన్లో సర్వే కమిషనర్ కు ఫిర్యాదు చేయడం చేశారు. గ్రామ, మండల స్థాయి నుంచి జిల్లా అధికారుల వరకు పనిచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారనే విషయం ఫిర్యాదుతో సర్వే కమిషనర్ రాష్ట్రస్థాయిలో జాయింట్ ఎల్పిఎం ల ద్వారా నష్టపోతున్న రైతులందరికీ న్యాయం జరిగేలా 26 జిల్లాల సర్వే అధికారులకు ఈ నెలాఖరు లోగా జాయింట్ ఎల్ పి ఎం ఉన్న స్థానంలో 5 డివిజన్ చేసి, హక్కున్న వారికి వారికి హక్కున్న మేరకు ఎల్పిఎం లు కేటాయించాలని సర్వే, సెటిల్మెంట్ ల్యాండ్ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు.

**ఉమ్మడి ఎల్పిఎంతో చిక్కులు:** : గతంలో సర్వే నంబర్లు వాటి స్థానంలో సబ్ డిజైనర్ వారీగా భూముల లెక్కలు ఉండేవి. వాటి స్థానంలో ల్యాండ్ పార్సిల్ నంబర్లు కేటాయించడం రైతులకు అనేక రకాల సమస్యలు తెచ్చిపెట్టింది. ఇద్దరు ముగ్గురు రైతులకు కలిపి ఒకటే ల్యాండ్ పార్సల్ ఇవ్వడంతో ఆన్లైన్ లో సర్వే సబ్ డివిజన్లు కనిపించకుండా పోతున్నాయి. ఆన్లైన్ భూముల వివరాలు లేకపోవడంతో రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు రాకుండా పోతున్నాయి. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు సైతం అందకుండా పోవడంలో ఆన్లైన్ కొర్రీలతో ఆగుతున్నాయి. ఒకే పార్సెల్ నంబరు ఉండడంతో ఆయా ఎల్పీఎం పరిధిలోని రైతులందరి భూములు ఒకే రైతుకు చూపుతుండడంతో అనర్హులవుతున్నారు. ఎల్ పి ఎం విడిగా కేటాయించాలని రైతుల కోరుతున్నా తహసిల్దార్ కార్యాలయాల్లో రైతులకు చుక్కెదురే అవుతోంది. దీంతో సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ కమిషనర్ దృష్టికి తమ ఫిర్యాదును ఆన్లైన్లో పంపించడంతో స్పందించిన కమిషనర్ వెనువెంటనే ఇలాంటి సమస్యలు ఒక్కరితో కాకుండా రాష్ట్రమంతా ఉంటాయని గ్రహించిన రాష్ట్ర అధికారి ఉత్తరోధర రాష్ట్రంలోని ఉమ్మడి ఎల్పీఎంలను తొలగించి ఎవరికి వారికి ఎల్పీఎంలను కేటాయించాలని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశాలు అందజేశారు. కంగుతిన్న సర్వే, సెటిల్మెంట్ ల్యాండ్ అధికారులైన మండల స్థాయిలో సర్వేర్లు ఇప్పుడు హడావిడి చేస్తూ జాయింట్ ఎల్పిఎంలను చేసేందుకు రికార్డుల ప్రక్షాళనకు సంసిద్ధమయ్యారు.

## సామాజిక సేవలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సేవలు అమోఘం...

### అన్వు ప్రసాద్ దాస్ స్టేట్ డైరెక్టర్ మై బారత్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కమలానగర్ ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ , మై భారత్ శాఖకు అనుబంధ సంస్థ అయిన ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మై భారత్ డైరెక్టర్ అన్నుమాన్ ప్రసాద్ దాస్ విచ్చేశారు. అనంతపురం జిల్లాలో ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహించే సేవా కార్యక్రమాల వివరాలను సొసైటీ కార్యదర్శి షేక్. చాందిని ఆయనకు వివరిస్తూ యువతలో సామాజిక నైపుణ్యం పెంచడానికి అనేక రక్తదానం, పరిసరాల పరిశుభ్రత, కేంద్ర ప్రభుత్వాల స్కీములను ప్రజలలో చైతన్యం కలిగిస్తూ , నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను మరియు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సులు, బాల్యవివాహాలు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన జరిపే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మా సంస్థ జిల్లా స్థాయి లో ఉత్తమ సామాజిక సంస్థగా 2022/23 సంవత్సరముగాను మై భారత్ జిల్లా ఉత్తమ సేవా సంస్థగా అవార్డును కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మై భారత్ అనంతపురం జిల్లా డిస్టిక్ యూత్ ఆఫీసర్ రాహుల్ గిరిధర్ రెడ్డి, మై భారత్ వాలంటీర్లు జయ మారుతి, కే దివ్య తేజ, శ్రీకాంత్, మహేంద్ర ధోని, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు బాలాజీ, బోయ రాసి, అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్య అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ : గుంతకల్లు రైల్వే పోలీస్ వారితో కలిసి గుంతకల్లు రైల్వే స్టేషన్ నందు అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం 2025 కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అయినది. డ్రగ్స్ రహిత సమాజం – సంక్షేమానికి సంకేతం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు మరియు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి ఆదేశాల మేరకు డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి గుంతకల్లు రైల్వే స్టేషన్ నందు ఆర్పిఎఫ్ సీఐ వసంతరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంకి సంబంధించి ర్యాలీ ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే అనార్థాల గురించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సిఐ వసంతరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల కుటుంబం నష్టపోవడమే కాకుండా ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఎన్నో కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది అని తెలిపారు. ఎస్సై తిరుమల లక్ష్మి మాట్లాడుతూ అక్రమంగా మాలికద్రవ్యాలను తరలించడం మరియు వాటిని వినియోగిస్తున్నటువంటి వారపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా మాదక ద్రవ్యాలను ఉపయోగించి యువత అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకొని కుటుంబాలను నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ మాదక దవ్యా దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవానికి సంబంధించి ముందుగా రైల్వే పోలీస్ మరియు పార్సిల్ ఆఫీస్ సిబ్బంది మరియు సఫాయివాలా మరియు ఆటో డ్రైవర్స్ ఇంకా రైల్వే సిబ్బంది తో కలిసి ముందుగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు సంబంధించి ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు అనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి, సిఐ వసంతరావు, ఎస్ఐ తిరుమల లక్ష్మి, వెంకటేష్, గణేష్, రైల్వే ఆర్పిఎఫ్ సిబ్బంది, షాప్స్ నిర్వహిస్తున్న నిర్వాహకులు, ప్రజలు, యువత పాల్గొనడం జరిగింది.

## అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు తమకు తెలియకుండానే డ్రగ్స్ వలలో పడుతున్నారని, చెడు స్నేహితుల వల్ల మంచి విద్యార్థులు కూడా క్రమంగా వ్యసనాల బారిన పడి డ్రగ్స్ వినియోగం నుండి విక్రయదారులలాగా మారుతున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమని, తల్లితండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఎంతో శ్రమకూర్చి వారిని చదివిస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు. తను ఈ మధ్యకాలంలో విద్యార్థులు పల్లెల నుండి వచ్చి పట్టణాల్లో హాస్టల్లో ఉంటూ తల్లితండ్రులకు దూరంగా ఉండటం వల్ల వ్యసనాలకు అలవాటుపడి తల్లితండ్రులకు ఆలస్యంగా అతను తెలిసి తీవ్ర వేదన చెందుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ కేవలం మిత్రులతో కలిసే పార్టీలకు దూరంగా ఉండాలని సూచించారు. కావున విద్యార్థులందరు మాదకద్రవ్యాల జోలికి వెళ్ళకుండా తమ భవిష్యత్తును ప్రగతి పథం వైపు తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, అనంతపురము శ్రీ రామమోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను ముందే నిర్ణయించుకొని ఎలాంటి వ్యసనాలకు లోనుకాకుండా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్ఫోర్స్మెంట్), అనంతపురము అయిన శ్రీ రామ్ గారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు తమ పర్సనాలిటీ లో సెల్ఫ్ కంట్రోల్ అలవాటు చేసుకోవాలని, వ్యసనాల జోలికి వెళ్ళకుండా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అలాగే అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్, అనంతపురం శ్రీమతి రేవతి గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల శ్రమను ప్రతి క్షణం గుర్తుచేసుకోవాలని, వారి ప్రగతి నిర్ణయించుకునే బాధ్యత వారి పైనే ఉందని ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల ప్రిన్సిపల్ సరితా రెడ్డి మాట్లాడుతూ అధికారులు చెప్పిన విషయాలు తమ జీవితంలో అమలు చేసి మంచి ఫలితాలను పొందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురము ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ అన్నపూర్ణ, ఇ.ఎస్.టి.ఎఫ్.ఇన్స్పెక్టర్ జయనాథ రెడ్డి, బుక్కరాయసముద్రం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగ సునీతా రాణి, అనంతపురము సబ్ ఇన్స్పెక్టరు జయనరసింహ, జాకీర్ హుస్సేన్ మరియు కృష్ణా రెడ్డి మరియు ఎస్.ఎస్.బి. ఎన్. కళాశాల ఎన్.ఎస్.ఎస్.కోఆర్డినేటర్ బాబా పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు సాంబశివుడికి ఘన సన్మానం

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం ఇరవెందల గ్రామంలో గత 8 సంవత్సరంల నుండి తమ గ్రామ విద్యార్థుల కు మంచి విద్యా, బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు సాంబశివుడుని ఘనంగా సన్మానిం చినట్లు విద్యార్థుల తల్లి,దండ్రులు గ్రామస్తులు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతంకు చెందిన తమ గ్రామంలో 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతో పాటు మంచి విద్యాబుద్ధులు నేర్పి వారికి ఏంజేబీ, రెసిడెన్సియల్‌లలో సీట్లు వచ్చేలా కృషి చేసిన సాంబశివుడు టీచర్ ని ఘనంగా సన్మానించడం సంతోషకరమని తెలియజేశారు. 2025 సంవత్సరంలో 5వ తరగతి 10 మంది విద్యార్థులు నవోదయ పరీక్షలు రాయగా వారిలో 9 మంది విద్యార్థులకు ఫ్రీ సీట్లు రావడం తో పాటు 2024లో 3 విద్యార్థులకు,2023 3 విద్యార్థులకు నవోదయ ఫ్రీ సీట్లు వచ్చేలా కృషి చేసిన ఆయనకు తమ గ్రామస్థులమంతా రుణపడి వుంటామని తెలియజేశారు. గ్రామస్తులంతా ఆయనను ఉత్తమ ఉపాధ్యా యునిగా పేరు పెట్టిన సాంబశివుడిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులు సాంబశివుడు, సీబీ రాజు, సుధారాణి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి ఫ్లవర్ బొకేలు అందించి పూలమాలలతో వారినీ సన్మానించామని పాఠశాల కమిటి ఛైర్మేన్ తలారి గంగరాజు తెలియజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ కార్యవర్గ సమావేశం పరిచయ వేదిక




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన రోటరీ క్లబ్ కార్యవర్గ సమావేశం పరిచయ వేదిక జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికైన క్లబ్ అధ్యక్షులు యు సుధీర్ కార్వా, కార్యదర్శి కె రవికుమార్, ప్రధాన కార్యదర్శి బి శిరీష్ కుమార్, కోశాధికారి జి శ్రీనివాసులు, జి శివానంద, సభ్యులు కేదార్నాథ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో చేయబోయే సేవా కార్యక్రమాల గురించి తెలియజేశారు. నేడు సాయంత్రం ఆరు గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాయిచూర్ నుంచి డిజి 27-28 త్రివిక్రమ్ జోషి వస్తున్నారు. మరియు ఏజీ 25-26 సుమంత్ నంబూరి రోటరీ ప్రెసిడెంట్ మరియు సభ్యులను ప్రమాణ స్వీకారం చేపిస్తారు. ఇన్నర్ వీల్ కు సంబంధించి సుమిత్ర రాజేష్ పి డి సి 23-24 ప్రెసిడెంట్ గా కందూరి సునీత, సెక్రటరీ పొలమాడ జ్యోతితో ప్రమాణ స్వీకారం చేపిస్తారు.

## 29 న బ్రాహ్మణ ఐక్యవేదిక సమ్మేళనం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని బ్రాహ్మణులందరూ 29 జరుగు ఐక్యవేదికకు హాజరు కావాలని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు లక్ష్మీ నరసింహ శాస్త్రి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకటవ రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో 29వ తేదీ ఉదయం 10 గంటలకు బ్రాహ్మణుల ఐక్యవేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో శాఖా పరమైన బేధాలు లేకుండా హాజరు కావాలన్నారు. బ్రాహ్మణులు ఐక్యమత్యంతో ఆర్థిక వనరులను చేకూర్చడం, వివాహాలకు సంబంధించిన విషయాలు, దేవాలయాలలో బ్రాహ్మణులకు జరుగుతున్న అన్యాయాలు ఇతర వాటిపైన సమావేశంలో చర్చలు నిర్వహిస్తామన్నారు.

## జూలై,ఆగస్టు నెలలో చేపలు పట్టడం నిషేధం..

### మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పెద్దబాబు నాయక్



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు పీఏబీఆర్, అలాగే జీడిపల్లి రిజర్వాయర్లో జులై ఆగస్టు నెలలో చేపలు పట్టడము నిషేధమని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి,పెద్దబాబునాయక్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై, ఆగస్టు నెలలోచేపలసంతాన ఉత్పత్తి జరుగుతుందని. కావున ఈ రెండు మాసంలలో చేపలు ఎవరు పట్టకూడదని ఒకవేళ చట్టాన్ని ధిక్కరించి పట్టినట్లయితే చేపలఅభివృద్ధి అంతరించిపోవడానికి ఎక్కువగా అవకాశం ఉన్నది. కావునఎవరు చేపలు పట్టకూడదని తెలిపారు. ఎవరైనా చేపలు పట్టినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చేపల వేటకు వెళ్లే వారికి హెచ్చరించడమైనది.

## గుంతకల్లు రైల్వే స్టేషన్లో తనిఖీ



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు 25వ తేదీ రాత్రి 9 గంటల నుండి 26వ తేదీ ఉదయం ఐదు గంటల వరకు అనుమానాస్పద ప్రయాణికుల బ్యాగులను గుంతకల్ రైల్వే స్టేషన్ నైట్ ఇంచార్జ్ ఏఆర్ఎస్ఐ బి వెంకట రమణ, పిసి లాలూ స్వామి, పిసి నాగార్జున, ఏఆర్ఎస్ఐ గౌస్ మోద్దీన్, పిసి సుధీర్ లు భారీగా తనిఖీ చేయడం జరిగింది. సిబ్బంది రైల్వే స్టేషన్ లో అన్ని ప్లాట్ఫారంలోను తనిఖీ చేయడమైనది.

## ఆశా కార్యకర్త పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆమిద్యాలలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. గురువారం డాక్టర్ పావని దరఖాస్తుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. పదో తరగతి పాసైన మహిళా అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులని వెల్లడించారు. గ్రామానికి చెందిన స్థానికులు జూన్ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ పావని తెలిపారు.

## బెలుగుప్పలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

### మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

### డ్రగ్స్ లేని సమాజం కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం - అధికారులు, నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో అంతర్జాతీయ మాదగద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంఈఓ హరికృష్ణ, ప్రధానోపా ధ్యాయులు వెంకట ప్రసాద్, ఎస్ఐ శివ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, ఆర్ఐ నగేష్, ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి పంచాయతీ కార్యదర్శి శివరంజని పాల్గొని, ముందుగా బ్యానర్లు పట్టుకొని ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించారు. అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ.. డ్రగ్స్ ను తరిమి కొడదాం – ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, యువత భవిష్యత్తును నాశనం చేసే ఈ మహమ్మారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్నేహితుల ఒత్తిడికి లోనై తప్పుడు మార్గంలో వెళ్లవద్దని కోరారు. పిల్లలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు కనిపిస్తే వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారి సమస్యలను అర్థం చేసుకోవడం ద్వారా డ్రగ్స్ బారిన పడకుండా కాపాడవచ్చని తెలిపారు.డ్రగ్స్ వ్యసనాన్ని రూపుమాపడానికి ప్రభుత్వంతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు కలిసి పనిచేయాలన్నారు. డ్రగ్స్ సేవించినా, అమ్మినా ప్రోత్సహించిన వారి మీద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అందరి చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది తహసిల్దార్, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి అభిమాని చిరంజీవి ఆత్మబంధువే...

### నల్లగొండ్రాయనపల్లి రామకృష్ణ అభిమానం వెలకట్టలేనిది...

### త్వరలోనే అన్నయ్య చిరంజీవిని రామకృష్ణ కలుస్తారు..

### దీక్ష విరమింప చేసిన అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి తన ప్రతి అభిమానిని ఆత్మబంధువుగా భావిస్తారు. అభిమానులు అంటే ప్రాణమిచ్చే ఆయన అభిమానుల కోసం ఏం చేసేందుకైనా వెనకాడరని అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు, అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు మహేష్, భారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ అన్నారు. గత మూడు రోజులుగా సోమందేపల్లి మండలం నల్లగొండ్రాయనపల్లి రామకృష్ణ చిరంజీవి దర్శనం కోరి దీక్ష చేపట్టారు. చిరంజీవిని తన ప్రాణం కన్నా మిన్నగా అభిమానించే రామకృష్ణ మెగాస్టార్ చిరంజీవి నటించిన ప్రతి సినిమాను 30 సార్లు చూసేవాడినని.. ఆయన సినిమా రిలీజ్ అయితే ఓ పండగల చేసేవాడినని అన్నారు. చిరంజీవిని కలవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినా కలవలేకపోయానని.. ఆయనను కలిసి తాను రాసిన జానపద కథ చెప్పాలని.. మెగాస్టార్ చిరంజీవిని చూడడమే తన చివరి కోరికగా నిరాహార దీక్ష చేపట్టానన్నారు. అయితే విషయం తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు, అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు మహేష్, అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ లను రామకృష్ణ వద్దకు పంపించి, దీక్ష విరమింప చేశారు. త్వరలోనే రామకృష్ణను మెగాస్టార్ చిరంజీవి వద్దకు తీసుకెళ్లే ఏర్పాటు చేస్తామని వారు తెలపడంతో రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. తన కోరిక నెరవేరుస్తున్నందుకు రవణం స్వామి నాయుడు, మహేష్, భవాని రవికుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# మత్తుకు బానిసలై జీవితాలను చిత్తు చేసుకోవద్దు

## అవగాహన ర్యాలీలో సూచించిన వక్తలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: మాదక ద్రవ్యాలకు అలవాటు పడి ఆ మత్తుకు బానిసలై తమ జీవితాలను చిత్తు (నాశనం) చేసుకోవద్దని అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జీఎస్ రాం ప్రసాద్, తహసీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఎల్డీఓ నాగేశ్వర్ రావు, ఐసీడీఎస్ సీడీపీఓ లీలా పద్మావతి, ఎంపీడీఓ కొండన్న, ఎంఈఓ వెంకటరమేష్ యువతకు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అర్బన్ ఎస్ఐ జీఎస్ రాం ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి లక్ష్మీబజార్, పాత బస్టాండ్ మీదుగా వినాయక సర్కిల్ వరకు సాగింది. ఈ ర్యాలీలో మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం... జీవితాలను పరిరక్షించుకుందాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం వినాయక సర్కిల్ లో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మత్తు పదార్థాలతో జీవితం అంధకారం అవుతుందని, వాటికి దూరంగా ఉంటేనే జీవితంలో ఉన్నతమైన స్థానాన్ని దక్కించుకోవచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం కరోనా వైరస్ కంటే ప్రమాదకరమైనదని యువత గుర్తించాలన్నారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా తయారైందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వల్ల మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ జీవితాలను తామే నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువతలో మార్పు తీసుకురావడం తోనే డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. మన పరిసరాల్లో డ్రగ్స్ అమ్ముతున్నా, వాడుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి, సమాజ శ్రేయస్సులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ ఎస్ఐ పవన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, అంగన్ వాడీ సూపర్వైజర్లు జ్యోతిలక్ష్మి, నాగరత్న, అంగన్ వాడీ కార్యకర్తలు ఆయాలు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అంజి, కుమార్ లతో పాటు విద్యార్థులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో ప్రజా సంక్షేమానికి మరింత కృషి

▸▸ మొదటి పేజీ తరువాయి



ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని 20వ వార్డు నందు మన ఇంటికి.. మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కొనసాగించారు. వార్డులో కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా మహిళలు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. వాటిలోని ఇంటింటి వద్దకు ఎమ్మెల్యే వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతు న్నాయా? లేదా? అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఎమ్మెల్యే వార్డు ప్రజలను ప్రశ్నిస్తూ కార్యక్రమాన్ని కొనసా గించారు. ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ ఏడాదిగా కదిరి పట్టణ అభివృద్ధికి చేపట్టిన వివరాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించడం జరిగింది. ఎమ్మెల్యే ఇంటింటి వద్దకు పెళ్లి ప్రజలను ఆప్యా యతగా పలకరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సంక్షేమం కోసం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికే మెగా డీఎస్సీ, వృద్ధులకు రూ. 4 వేల పింఛన్ , ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, అమ్మకు వందనం అమలు చేయడం జరుగుతుం దని తెలియజేశారు. త్వరలోనే రైతుల ఖాతాలలో అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడంతో పాటు, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సైతం అమలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్రంలోని దాదాపు 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలలో అమ్మకు వందనం పథకం నిధులు జమ చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే, జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక బురదజల్లే కార్యక్రమాన్ని చేపడు తున్నట్లు విమర్శిం చారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారం మాదే అంటూ భ్రమలో ఉన్నారన్నారు. కదిరి పట్టణంతో పాటు నియోజక వర్గ అభివృద్ధిని ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కదిరి పట్టణంలో ప్రజల ఆశయాలకు అను గుణంగా వార్డుల అభివృద్ధి చేస్తామని, మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతేనే కదిరి పట్టణం మరింత అభివృద్ధి సాధ్యమని అందుకోసం నిరంతరం శ్రమిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా నాయకు రాలు పర్వీన్ భాను, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కేఎస్ బాహావుద్దీన్, హాను మంతు, అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## న్యాయ విజ్ఞాన


# విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

### జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గా కళ్యాణి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థులు మత్తు పదార్థాల మాయలో పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి డి దుర్గా కళ్యాణి అవగాహన కల్పించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ అధ్యక్షతన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక, అక్రమ రవాణా దినోత్సవాన్ని నిర్వహించగా ఉరవకొండ సివిల్ జడ్జ్ డి. దుర్గా కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే తీవ్రమైన పరిణామాలను విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాలను వియోగించే వారికి ఎలాంటి న్యాయపరమైన శిక్షలను వేస్తారో చక్కగా తెలియజేశారు. విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళితే తమ చదువులు పాడవడంతో పాటు, వారు శారీరక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటారని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాల రవాణా తీవ్రమైన నేరమని, అలాంటివారు పోలీసులకు పట్టుబడితే కఠినమైన కేసులు నమోదు చేస్తారని, కోర్టుల్లో నేరం నిర్ధారణ అయితే కఠినమైన శిక్షల అమలుకు ఆదేశాలు జారీ చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి. వెంకటరాముడు, వైస్ ప్రిన్సిపాల్ టి. మస్తానప్ప, అధ్యాపకులు డాక్టర్ అయ్యన్న, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ రమేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాన సత్రాన్ని యధావిధిగా కొనసాగనివ్వండి

### తహసిల్దార్ కు గ్రామ వాసులతో కలిసి వెంకటరెడ్డి విన్నపం



సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్: గ్రామ ప్రజలు చందాలు వేసుకొని ఏర్పాటు చేసుకున్న అన్నదాన సత్రాన్ని యధావిధిగా కొనసాగేలా చూడాలని గురువారం బుక్కరాయసముద్రం తహసిల్దార్ కు అదే గ్రామ ప్రజలతో కలిసి మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటరెడ్డి వినతితో విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన తహసిల్దార్ శ్రీధర్ మూర్తితో మాట్లాడుతూ.. అన్నదాన సత్రం పై కన్నేసిన అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఎలాగైనా సత్రాన్ని తొలగించి ఆ స్థలం కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన చెందారు. అంతేకాకుండా 1967 నుంచి అన్ని కరెక్ట్ గా ఉండి మా హక్కు అనుభవంలో గల స్థలంలో జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న అంగన్వాడిని సైతం తొలగించాలని అదే గ్రామంలో ఉన్న కొంతమంది తహషిల్దార్ కి వినతి పత్రం ఇచ్చినందున మరో వర్గం మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని తహసిల్దార్ కి ఆధారాలు అందజేశామని వారు ఈ సందర్భంగా తెలి యజేశారు. అధికారం ఉంది కదా అని ఎక్కువ మిడిసి పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పీర్ల పండగను మా గ్రామ ప్రజలు సజావుగా నిర్వహించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా వారు ఈ సందర్భంగా కోరారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో చిచ్చుపెట్టే ప్రయత్నాలు ఇప్పటికైనా మానుకుంటే అందరికీ మంచిదని ఒక వర్గం వారు తెలియజేశారు, ఈరోజు అధికారం ఉంది కదా అని మిడిసి పడకుండా ప్రజలు ప్రశాంతంగా ఉండేలా సహకరించి పల్లెల్లో ఫ్యాక్షన్ గొడవలు తలెత్తకుండా చూసుకుంటే బాగుంటుందని మాజీ సింగల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి తాసిల్దార్ కు విన్నవించారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటారని, పచ్చగా ఉండే పల్లెల్లో ఫ్యాక్షన్ భూతం రాకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసిల్దార్ శ్రీధర్ మూర్తికి సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నంపల్లి గ్రామ నివాసులందరూ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుడి బాధ్యత : సిఐ



గుత్తి, మేజర్ న్యూస్ : మాదకద్రవ్యాల వినియోగంవలన కలిగే దుష్ప్రభావాలపై యువతి యువకులు కు అవగాహన కలిగి ఉండాలని మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుణి బాధ్యత అని సిఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సిఐ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ పుణ్యవతి, కమీషనర్ జబ్బర్ మీయా అధ్యక్షతన గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ఎన్టీఆర్ సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్, గాంధీ సర్కిల్ వరకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కళాశాల్లో విద్యార్థులు, యువత డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వారికి అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యత గా డ్రగ్స్ ను అరికట్టేందుకు పోలీసుల కు సహకారం అందించాలన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం రవాణా పై ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ 100, 1908 ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. ఈ ర్యాలీలో ఎఎస్ఐ అజాద్, ప్రధానోపాధ్యాయులు సుంకన్న, టిడిపి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నెంబర్ చికెన్ శీనా, టిడిపి నాయకులు ప్రతాప్, విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూముల కౌలుకు బహిరంగ వేలం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సంబంధించి మండలంలోని రేణుమాకులపల్లి పరిధిలోని ఆలయ భూములను మూడేళ్ల పాటు కౌలు చేసుకునేందుకు ఈ నెల 28వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. గురువారం దేవాలయ కార్యనిర్వాహాధికారి వేలానికి సంబంధించి వివరాలను వెల్లడించారు. వేలం 2025 జూన్ 28 వ తేదీ ( శనివారం) ఉదయం 11 గంటలకు ఉరవకొండ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ ఆవరణమునందు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.రూ 1000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. సర్వే నంబర్ 103 లోని 9.67 ఎకరాల భూమిని మూడేళ్ల పాటు కౌలు చేసుకునేందుకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవస్థానానికి బాకీలు ఉన్నా , ఎలాంటి లావాదేవీలు కలిగి ఉన్నా వేలంలో పాల్గొనే అర్హత ఉండదన్నారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పాడిన పాట మొత్తం చెల్లించి తగిన రసీదు పొందాలని సూచించారు. అలా చెల్లించని యెడల డిపాజిట్టు అపరాధ రుసుము కింద జమ చేసుకొని, తిరిగి వేలం నిర్వహిస్తామని వెల్లడించారు. వేలాన్ని రద్దు చేయడానికి, వాయిదా వేయడానికి దేవదాయ శాఖకు పూర్తిగా అధికారం ఉంటుందని గుర్తు చేశారు. వేలం హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరుకు లోబడి ఉంటుందని , వేలం షరతులు అంగీకరించిన వారు వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## సర్వీస్ లెజెండ్ అవార్డు అందుకున్న విజయ్ సాయికుమార్



అనంతపురం, మేజర్ న్యూస్ : కోల్ కత్తాకు చెందిన స్వామి వివేకానంద స్ఫూర్తి విజ్ఞాన కేంద్రం వారు ఇచ్చే లిసర్వీస్ లెజెండ్ అవార్డును అనంతపురం జిల్లాకు చెందిన సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ కు వరించింది. గత నెలలో కోల్ కత్తాలో వారు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి కొన్ని అనివార్య కారణాల వలన విజయ సాయికుమార్ వెళ్లకపోవడంతో అవార్డును లిఈరోజు మై భారత్ కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో మై భారత్ రాష్ట్ర డైరెక్టర్ అన్షుమాన్ ప్రసాద్ దాస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈరోజు అధికారి పర్యటన సందర్భంగా అనంతపురం విచ్చేసిన ఆయన చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత తప్పు పట్టకుండా సేవ మార్గం వైపు నడవాలని, సేవనేది జీవితంలో ఒక భాగం కావాలని ఆయన కోరారు. అనంతరం సాయి ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ముఖ్యంగా నారాయణ సేవ కార్యక్రమాన్ని మహాప్రస్థాన సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందిస్తూ ఈ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కేంద్రం డి డి ఓ జి శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రాహుల్ గిరి రెడ్డి ,వాలంటీర్లు సాయి ట్రస్ట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్‌లను కలిసిన ఏపీ హంస జిల్లా కార్యవర్గం



అనంతపురం మేజర్ న్యూస్: ఏపీ హంస జిల్లా 2025నూతనంగా మన అనంతపురం జిల్లా కు విచ్చేసిన మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా, కు మరియు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం కి 26-06-2025 వ తేది మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చము అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి. పామన్న, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోకిల. చామండేశ్వరి అసోసియేట్ ప్రెసిడెంట్ జి. నాగమణి, జిల్లా కార్యదర్శి సంఘ. వేణుగోపాల్,సిటీ. ప్రెసిడెంట్ కుళ్లాయ్ బాబు, , శోభారాణి, కోశాధికారిపి.వి. కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరి డి. మహేంద్ర బాబు, నూరి, తాలూకా ప్రెసిడెంట్ నల్లప్ప, రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షులు పి సుజాత, రామాం జినేయులు, జమున,అలివేలు మంగమ్మ, తిప్పేరుద్రమ్మ, అంజనమ్మ సిటీ ట్రజరర్. ఎల్లప్ప సిటీ జాయింట్ సెక్రటరీ. సుదర్శన్ రెడ్డి లోకేశ్వర్ రెడ్డి,విజయప్రసాద్ పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్‌ను కలిసిన ఈసీజీ టెక్నీషియన్లు



అనంతపురం మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ ఆత్మారాం ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఈసీజీ టెక్నీషియన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆత్మారాం మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అందరి సహకారం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈసీజీ టెక్నీషియన్ల బాధ్యతలు అత్యంత కీలకమని వారు మరింత మెరుగైన వైద్యసేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, శ్రీరాములు, పవన్ కుమార్, ఈ సి జి టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించిన ఎమ్మెల్యే

నల్లమాడ మేజర్ న్యూస్ : నల్లమాడ కేజీబీవీ పాఠశాలలో 8 9 10వ తరగతి విద్యార్థుల కు సంబంధించిన మ్యాథ్స్ హిందీ పాఠాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బోధించారు. పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన గణితం , సైన్స్,హిందీ పాఠ్యాంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా ఆయా పాఠ్యాంశాల్లో బోధన చేయాలని ఉపాధ్యాయినీలకు సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని అక్కడ ఉన్న సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. మరుగుదొడ్లు ,పాఠశాల ఆవరణంలో శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు



# చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**– శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి – సర్వసభ్య సమావే శానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే**



నల్లమాడ మేజర్ న్యూస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించే మూడు నెలకు ఒక్కసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి పుట్టపర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల అధ్యక్షురాలు సునీత భాయ్ జడ్పిటిసి రామచంద్రారెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొని సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు శాఖల వారిగా సమస్యలను తెలియజేస్తూ గత సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఎన్ని పరిష్కరించారని ప్రజా ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు శాఖల వారీగా సమావేశంలో ఆయా శాఖల అధికారులు సంబంధించిన విషయాలను వివరించారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించినప్పుడే బాధ్యతగా ప్రజలు గుర్తిస్తారని అధికారులు కూడా అదే స్థాయిలోనే క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడు ప్రతి ప్రతి ఒక్కరు కృతజ్ఞత భావంతో ఉంటారన్నారు తహసిల్దార్ ఎంపీడీ.వవ్యవసాయం విద్య. వైద్యం. ఉద్యానవనం.విద్యుత్. ఆర్డబ్ల్యూఎస్. గృహ నిర్మాణ. పశు వైద్యం.తదితర శాఖల అధికారులు ఆయా శాఖల సంబంధించిన విషయాలను తెలియజేశారు.. సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూ రెడ్డి....హాజరైన ప్రజా ప్రతినిధులు ఇలా వచ్చి అలా వెళ్లారు... క్రమశిక్షణ కరువైన సర్వసభ్య సమావేశం..... సర్వసభ్య సమావేశంలో మండలంలోని అన్ని పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు ఎంపీటీసీలు సంబంధించిన అధికారులు పాల్గొని ప్రజా సమస్యల పరిష్కరించిన పనులు. చేయవలసిన పనులు గురించి రైతులకు రాయితీలు అనేకంశాల పైన చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అయితే సమావేశంలో గత ప్రభుత్వంలో ఎన్నుకోబడిన వైఎస్ఆర్సిపి సభ్యులు ఎక్కువగా ఉన్నారు అయితే ఆయా పంచాయతీలలో నెలకొన్న సమస్యలను గత సమావేశంలో శాసనసభ్యురాలు దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకురావడం జరిగింది ఆ సమస్యలను ఎన్ని పరిష్కరించారని క్షేత్రస్థాయిలో ఏ మేరకుఅధికారులు పర్యటించి పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో ఉన్న.అధికారు లతో ఎమ్మెల్యే సమావేశం కొనసాగింది సర్వసభ్య సమావేశం జరుగుతుండగానే కొంతమంది వినత పత్రాలు ఇవ్వడానికి సమావేశంలో పాల్గొన్నారు.. ఇదిలా ఉండగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడిన మహిళలు రాకుండా కొంతమంది వారి తరఫున హాజరై సమావేశంలో కాసేపు ఉండి వెళ్లిపోయారు సమావేశంలో అధికారులు ఎవరు ప్రజాప్రతినిధులు ఎవరు అన్న విషయాలను ప్రోటోకాల్ ప్రకారం చూడకుండా బాధ్యత రహితంగా నిర్వహించినట్లు కార్యాలయం వద్దకు వచ్చిన ప్రజలు తదితరులు చర్చించుకోవడం కనబడింది. రాబోవు సర్వసభ్య సమావేశంలోనైనా ప్రజాప్రతినిధులే సమావేశంలో పాల్గొనే విధంగా చర్యల చేపట్టాల్సిన అవసరం ఉంది

## సర్వేయర్లకు పదోన్నతులు కల్పించాలి

**– జిల్లా కలెక్టరేట్ ఎదుట సచివాలయ సర్వేయర్ల నిరసన**



అనంతపురం మేజర్ న్యూస్: జిల్లా కలెక్టరేట్ లోని సర్వే జిల్లా కార్యాలయం ఎదుట సచివాలయ సర్వేయర్లు గురువారం ఉదయం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమకు పదోన్నతలను కల్పించిన అనంతరమే బదిలీల ప్రక్రియను చేపట్టాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ వ్యవస్థ ప్రారంభం అయినప్పటి నుంచి తాము ఆయా ప్రాంతాలలోనే విధులు నిర్వహిస్తున్నామని ఎలాంటి అభివృద్ధి లేకుండా బదిలీలు కూడా చేపట్టకుండా తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ప్రభుత్వం బదిలీల ప్రక్రియను చేపడుతున్న నేపథ్యంలో వెంటనే తమకు పదోన్నతులు రేషనలైజేషన్ వ్యవహారాన్ని పూర్తి చేసిన అనంతరమే బదిలీలను చేపట్టాలని కోరారు. తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు నిరసనలు కొనసాగిస్తామన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం రుద్రంపేట గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికులు చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణను పంచాయతీ కార్యదర్శి యూ.హిదయతుల్లా గురువారం ఉదయాన్నే పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంచాయతీలో ప్రతిరోజు... ప్రతి ఇంటి నుంచి తప్పనిసరిగా పారిశుధ్య కార్మికులు చెత్తను సేకరించాలని, ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా డస్ట్ బిన్ లో సేకరించి... వాహనాల్లోకి తరలించాలని తెలియజేశారు. పంచాయతీని పరిశుభ్రతలో క్లీన్‌గా ఉంచాలని ఆయన కార్మికులకు సూచించారు.

## ఘనంగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ వార్షికోత్సవం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ వార్షికోత్సవ సభ గురువారం అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని యేసు కృపా మందిరంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు ఆర్చ్ బిషప్ ఎ.సి.ఐ హనుసర్, కర్ణాటక రెవ. డాక్టర్. కె. స్టీవెన్ సురేష్ ప్రసంగిస్తూ యెహోవా నిన్ను నిత్యము నడిపించును క్షామకాలమున నిన్ను తృప్తిపరచి నీ ఏముకలను బలపరచునన్నారు. గౌరవ అతిథులు: రెవ. బెంజిమెన్ , గాడ్స్ గ్రేస్ మినిస్ట్రీస్ ట్రస్ట్, బెంగళూరు ప్రసంగమును తెలుగులోనికి తర్జుమా చేశారు.గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు, ఏవో బైబిల్ మిషన్ శుభాకాంక్షలు తెలియజేసి పదివేల రూపాయలు అసోసియేషన్ విరాళం అందచేశారు. ముఖ్య ప్రసంగీకులు చేతుల మీదుగా పాస్టర్ కే లాజరస్ క్రీస్తు విశ్వాసుల సంఘము గార్లదిన్నె 20,000, పాస్టర్ చార్లెస్ నాయక్ బేతనియా ప్రేయర్ హౌస్ రూ.25,000 చర్చి నిర్మాణము నిమిత్తము ఆర్థిక సహాయము అందజేశారు. అనంతరం 5వ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. ఆర్చ్ బిషప్ రెవ. డాక్టర్. కె. స్టీవెన్ సురేష్ ప్రార్థన, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమము ముగించబడినది. సభ్యులందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా, పాస్టర్.కె. లాబాన్ సుధాకర్ , పాస్టర్. విజయ్ సింహ , పాస్టర్ చార్లెస్ నాయక్ , గౌరవ సలహాదారులు పాస్టర్ ప్రకాష్, ఎల్లనూరు, పాస్టర్ శాంసన్ నాయక్ , పాస్టర్ గిద్యోను , పాస్టర్ చెల్లా కిషోర్ ,పాస్టర్ హరికృష్ణ,పాస్టర్ జేమ్స్ పాల్ నాయక్, పాస్టర్ విజయ్ కుమారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గత ప్రభుత్వ నిర్వాకం వల్లే గంజాయి జాడ్యం

**-యువత ఈ వ్యసనానికి బానిసై జీవితాల్ని పాడుచేసుకోవద్దు**
**-మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ దినోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-చెన్నేకొత్తపల్లిలో అవగాహన ర్యాలీ**



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్లే రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ దినోత్సవం చెన్నే కొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎంపిడిఓ కార్యాలయం సర్కిల్ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వాక్ థాన్" ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సిఐ శ్రీధర్, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి ఎస్ఐలు, పోలీసులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో మాదకద్రవ్యాలు అన్నవి రాష్ట్రంలో కనిపించేవి కావని... వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం స్వార్థ ప్రయోజనాల వల్ల గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయాలు చేశారన్నారు. దీని నిర్మూలనకు కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ ఈగల్ టీం ద్వారా అనేక చర్యలు తీసుకుందన్నారు. ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ కొంతమంది గంజాయి సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వాటి పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువత ఈ మత్తులో పడి జీవితాలని నాశనం చేసుకోవద్దని ఆమె సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉంటూ.. ఇలాంటి వాటి జోలికి వెళ్లకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు డిఎస్పి హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, వాడకంపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోందన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయికి బానిసలుగా మారవద్దని డీఎస్పీ సూచించారు.

# మంత్రి నాయకత్వంలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపు

**-ధర్మవరం డివిజన్‌లో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం స్థాపనకు తొలి అడుగు**
**- మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రేరణ, దిశానిర్దేశం, సహకారంతో ధర్మవరం డివిజన్‌లో ఒక కీలకమైన అభివృద్ధి కార్యక్రమానికి బీజం పడింది. వ్యవసాయరంగాన్ని శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు, రైతులకు ఆధునిక శిక్షణా వనరులను అందించేందుకు సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం, అప్పెరచేరువు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం స్థాపనకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో, మంత్రి సూచనల మేరకు ప్రభుత్వం డా. వై.ఎస్.ఆర్ తోటగతి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి డా. సి. మధుమతి (అసోసియేట్ డైరెక్టర్, రాయలసీమ జోన్, తిరుపతి) అధ్యక్షత వహించగా, సభ్యులుగా డా. కె. సుబ్రమణ్యమ, డా. ఎం. శివ ప్రసాద్, డా. ఎం. బాలకృష్ణ ఉండగా, వీరు గ్రామాన్ని సందర్శించి క్షేత్ర స్థాయిలో గురువారం ఈ నిపుణుల బృందం అప్పెరచేరువు సమీపంలోని సర్వే నంబర్లు 96, 97, 63 లో కలిపి కేటాయించిన సుమారు 68 ఎకరాల భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని, కేంద్ర స్థాపనకు తన సంపూర్ణ మద్దతును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో స్వర్ణలత, మండల సర్వే అధికారులు, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ రాయలసీమ జోన్ ఛైర్మన్ డా.సి.మధుమతి, డా. కె. సుబ్రహ్మణ్యమ్మ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా.ఎం.శివ ప్రసాద్, ప్రొఫెసర్ (హార్ట్) %జూం%, సీనియర్ సైంటిస్ట్ %ు% కెవికె అధిపతి డా. ఎం. బాలకృష్ణ, ఆర్టికల్చర్ ఏవో మురేశ్వరి, పర్ణంది, అధికారులు, బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, బీజేపీ సీనియర్ నాయకులు వీరనారప్ప, ప్రతాప్ రెడ్డి, సురేంద్ర నాయుడు, కావేటి మల్లికార్జున, చింతలపల్లి రమేష్, టీడీపీ నాయకులు గంటాపురం జగ్గు, సాంబ, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే రేషన్ పంపిణీ సక్రమంగా చేపట్టాలి..

**-జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాం గులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను సక్రమంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం గార్లదిన్నె మండల కేంద్రంలోని ఎఫ్.పి షాప్ ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారురాలి ఇంటి వద్దకే వెళ్లి జెసి రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి 30వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం లోకాయుక్త కు సంబంధించి భూమి సమస్యపై ఉన్న ఒక కేసును విచారించారు. తదనంతరం గార్లదిన్నె హౌసింగ్ హౌసింగ్ లేఔట్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, తహసిల్దార్ ఈరమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించిన తైక్వాండో సబ్ జూనియర్, జూనియర్,క్యోరూగి, పూంసే జాతీయ స్థాయి పోటీలలో అనంతపురం జిల్లా క్రీడాకారులు ఎంతో మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో పలు పథకాలు సాధించినట్లు జిల్లా తైక్వాండో అసోసియేషన్ సభ్యులు గురువారం తెలిపారు.
క్యోరూగి విభాగంలో జి. యోగ చర్విత – బంగారం,
ఎ .జినిత్ కుమార్ – స్వర్ణం,జి . హర్షవర్ధన్ రెడ్డి – రజతం,వి.శ్రీ భవిష్య – రజతం,ఎస్.దేవాన్ష్ రెడ్డి – కాంస్యం,జి.శ్రీనివాస్ కళ్యాణ్ – కాంస్యం,
**పూంసే సబ్ జూనియర్ బాయ్స్ గ్రూప్ విభాగంలో**
బి. నివేద్ – కాంస్యం, ఎస్ . ఉమా మహేష్ – కాంశ్యం ,బి నితేష్ – కాంశ్యం లు సాధించి రాష్ట్రానికి ఓవర్ ఆల్ 3 వ ఛాంపియన్ షిప్ రావడం లో ముఖ్య పాత్ర మన జిల్లా క్రీడాకారులు ది కావడం జిల్లాకు గర్వకారణం అని స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివయ్య , కార్యదర్శులు ఎం. సాయిబాబా తెలిపారు. విద్యార్థుల ప్రతిభ పై కోచ్ లు నరేష్, రామాంజి లు , ఘనవిజయం పట్ల క్రీడాకారులు తల్లి తండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## మత్తుకు బానిసవుతున్న యువత

**-ఉజ్వల భవిష్యత్తు నాశనం**
**-డీఎస్పీ హేమంత్ కుమార్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మత్తు పదార్థాలతో యువత పెడదారి పడుతోందని తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం సుదూర ప్రాంతాల్లోని కళాశాలల్లో డబ్బులు వెచ్చించి చదివిస్తున్నా మాదకద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ధర్మవరం డీఎస్పీ హేమం తకుమార్ తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మాదక ద్రవ్యాలు వాడటం వల్ల కలిగే అనర్దాలు వంటి వాటితో ముద్రించిన పుస్తకాన్ని స్పందన ఆసుపత్రి బషీర్ ఆధ్వర్యంలో డీఎస్పీ హేమంత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...మత్తుపదార్థాల వల్ల చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. కుటుంబపోషణే భారంగా మారిన పరిస్థితుల్లో పిల్లలు మత్తుకు బానిసలు కావడంతల్లిదండ్రులనుతీవ్రమనస్థానానికి గురిచేస్తోందన్నారు. ఈ కార్యక్ర మంలో స్పందన ఆసుపత్రి మేనేజర్ బాబాఫకృద్దన్, సిబ్బంది దిల్ దార్ తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఆకస్మిక తనిఖీ



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామాపురం గ్రామంలోని చిత్రావతి నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాపై రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ధర్మవరం డివిజన్ తహసీల్దార్, బత్తలపల్లి మండలం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు రామాపురం గ్రామానికి చేరుకుని అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా, అనధికారికంగా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్లను వాహనాలను గుర్తించి భారీ జరిమానా విధించారు.
తహసీల్దార్ మాట్లాడుతూ, ఈ ఘటనపై పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని, ఈ తరహా ఘటనలు పునరావృతం అయితే మైన్స్ మినరల్స్ (డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టం కింద నేరంగా కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## నాటు సారాపై దాడులు నిర్వహించండి

**- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నాటు సారాయిపై అధికంగా దాడులు నిర్వహించాలని తద్వారా సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, పుట్టపర్తి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ ను స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను కూడా వారు పరిశీలించారు. నేడు నాటు సారా విక్రయాల వలన ఎంతోమంది కుటుంబాలను నష్టపోతు మృత్యుపాలు అవుతున్నారని, చట్ట ప్రకారం నాటు సారాయిని తుది ముట్టించాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి, సబ్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఇష్టం చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాజీ ఎంపిపి విద్యాధరణి కోరారు. రాష్ట్ర బిసిసంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల ఎం ఆర్ సి స్కూల్ నందు గోరంట్ల మండల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, గోరంట్ల మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, ఎంఈఓ లు డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణ విద్య కిట్ల పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల ఇష్టం చదువు అభ్యసిస్తే ఉన్నత స్థాయి అందుకోవడం చాలా సులువుగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల బాగా చదువు కొని రాష్టానికి దేశానికీ కీర్తి ప్రతిష్టలు తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారులు జాన్ రెడ్డప్ప, గోపాల్, టౌన్ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, వార్డ్ మెంబెర్ నాగరాజు, వేణు, గిరిధర్ గౌడ్, జయరాం, అజ్మతుల్లా, వార్డ్ మెంబెర్ రామచంద్ర, వృషభ దేవుడు, నాగమణి, బొబ్బిలి రామ్ మోహన్, షామిర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం వేడుకలకు అనుమతి తప్పనిసరి:ఎస్ఐ



శింగనమల,మేజర్ న్యూస్ : మొహర్రం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని శింగనమల ఎస్ఐ విజయ్ కుమార్ తెలియజేశారు. శింగనమల పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో మొహర్రం వేడుకలు నిర్వహణకు ముందుగా పోలీసుల నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. వేడుకలలో సమస్యలు సృష్టించిన,ఘర్షణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కేశపురం గ్రామంలో డిటిసి సూపర్వైజర్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము వహించరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండవలెనని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము, సాయంత్రము , జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికాహారము కొరకు రూ 6000 ఇచ్చెదరని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టీబి పరీక్షలు చేయుదురని తెలియపరచడం అయినది వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశు భ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరడమైనది ఈ కార్యక్రమములో ఏఎన్ఎం అనూష ఆశ వర్కర్లు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి శస్త్ర చికిత్స విజయవంతం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్ సి)లో అరవై ఏళ్ల వృద్ధురాలు జమ్మక్కకు నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతమైన ట్లు సీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పీ కొండా పురం గ్రామానికి చెందిన వృద్ధురాలు జమ్మక్క పుట్టుకతోనే హెర్నియా గడ్డతో బాధ పడుతుండేదన్నారు. వైద్య సేవల నిమిత్తం శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ కమలాధర్ను సంప్రదించగా ఆపరేషన్ చేయాలని సూచించారన్నారు. ల్యాబ్ టెక్నీ షియన్స్, నర్సులు సహకారంతో వృద్ధురాలికి ఆపరేషన్ సక్సెస్ అయిందన్నారు. నిరు పేద వృద్ధురాలి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ కోరారు. వైద్య బృందంను ఘనంగా సత్కరించారు.

## ట్రిపుల్ ఐటీలో సత్తా చాటిన టేకులోడు మహాత్మ జ్యోతి బాపూలే విద్యార్థినులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండలంలో ఉన్న టేకులోడు మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నారు. తమ పాఠశాలకు చెందిన స్పందన, హిమాబిందు నూజివీడు ట్రిపుల్ ఐటీ కి, భాను, కీర్తన విద్యార్థినులు ఇడుపు లపాయ ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం. శోభారాణి తెలిపారు. పాఠశాలలో కార్పొరేట్ కార్పొరేటర్ దీటిక పాఠశాలలో వసతుల కల్పనతోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన బోధించడంతో రాష్ట్ర స్థాయిలో పాఠశాల నిలుస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థిను లను ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయ సిబ్బందికి సైతం ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు

## పాడి రైతులకు అవగాహన సదస్సు



తనకల్లు , మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పరాకువాండ్లపల్లి వద్ద గల సంఘం పాల శీతల కేంద్రంలో గురు వారం పాడిరైతులకు పాల సేకరణ, పాల ఉత్పత్తి, పశు పోషణ పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగం డెయిరీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ మాట్లా డుతూ సంగం డైరీ పాడి రైతు అందిస్తున్న వాటి గురించి వివరిస్తూ ముఖ్యంగా ప్రతి గ్రామంలోనూ ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, నాణ్యమైన పశుదాన, పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై అందించడం, పశుపోషణకు తక్కువ ఖర్చుతో అధిక లాభం పొందే విధంగా సూచనలు అందించారు. త్వరలోనే రైతులు ఇంటి వద్దనే పశువులకు గర్భాదారిని దీక్షను ఇచ్చే సౌకర్యము అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు జనరల్ మేనేజర్ రవి బాలాజీ ఆనంద్ కుమార్, మేనేజర్, నాగరాజు, సిబ్బంది శ్రీధర్ రెడ్డి, శివయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన




మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని మధుగిరి ప్రధాన రహదారి వద్ద ను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ భాగస్వా మ్యంలో రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో మడకశిరలో నాలుగు మెగా జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించామని తద్వారా నియోజకవర్గ వందలాది మంది నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగాలు పొందారని వారు తెలిపారు. ఎన్నికల హామీల లో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం సీఎం చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని సోలార్ హబ్ గా ఏర్పాటు చేస్తున్నామని, నిరుద్యోగ యువతీ యువకులకు పట్టణంలోని ఎస్ వైటి ఆర్ డిగ్రీ కళాశాల వద్ద త్వరలో శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మెంబర్లు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, బిజెపి జనసేన టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులను స్వయం ఆధారిత పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- చిలమత్తూరు మండలంలో వ్యవ సాయ, అనుబంధ రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య సమావేశం విజయవంతం**



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** రైతులకు శిక్షణ, మార్కెట్ అవగాహన, బ్రాండింగ్ మాదిరిగా ఆధునిక వ్యాపార పరిజ్ఞానం అందిస్తూ, వారిని స్వయం ఆధారిత పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్ద డమే లక్ష్యంగా చిలమత్తూరు మండలంలో గురువారం రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య (ఎఫ్‌పిఓ) సమావేశం విజయ వంతంగా జరిగింది. ఈ సమావేశానికి చైతన్య రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సంఘం ఆతిథ్యం ఇచ్చారు. ఈ సమావేశంలో ఐదు మండలాలకు చెందిన బోర్డు డైరెక్టర్లు పాల్గొ న్నారు. 'ఫార్మ్ వేద' సంస్థ ఆధ్వర్యంలో ఉత్పత్తి, ప్రాసెసింగ్, ప్యాకింగ్, మార్కె టింగ్, బ్రాండింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రైతులు మార్కెట్‌పై అవగాహన పెంచుకొని గిట్టుబాటు ధరలు పొందే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. సర్ఫ్ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ రైతులు కేవలం పంటలు పండించే వారే కాకుండా, వాటిని వ్యాపారంగా మార్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. ఇందుకు కావలసిన సహాయం, శిక్షణను సర్ఫ్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ నరసయ్య, డిపిఎంలు శ్రీనివాసులు, రామ్మోహన్, గంగాధర్, రామిరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ దేవి, అంజినమ్మ, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తనకల్లు నల్లమాడ, గుడిబండ, ఓడి చెరువు, గాండ్లపెంట మండలాల బిఓడి, సభ్యులు సీసీలు సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక ఎంజీఎం హై స్కూల్ నందు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం స్వర నీరా జన బృందం ఆధ్వర్యంలో బుధవారం గాన గంధర్వ ఎస్పీ బాలసుబ్రమణ్యం 79వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, టెలివిజన్ వ్యాఖ్యాతగా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి వివిధ భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడారు. సినిమాల్లోనే కాక టి.వి రంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీ గాయకులను పరిచయం చేశారు. ఇవి కాకుండా ఈటీవీలో ప్రసారమైన స్వరాభిషేకం లాంటి కార్యక్రమాల్లో తన గానాన్ని వినిపించాడు. కేంద్ర ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారాన్ని, పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 25 సార్లు వివిధ విభాగాల్లో నంది పురస్కారం అందుకున్నాడు. మరణానంతరం కేంద్ర ప్రభుత్వం ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం కు పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిందని, విద్యార్థులలో కూడా క్రీడా, కళా స్ఫూర్తి పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్. ఈ.ఓ. గంగప్ప, ఎంజీఎం హెచ్.ఎమ్. రంగనాయకులు, అధ్యక్షుడు రామలింగప్ప, దయానంద్, దేవాంగ శంకరప్ప, ఏ. నాగరాజు ,ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం స్వర నీరాజన బృందం, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా మండల రూరల్ కన్వీనర్ గా కల్లుమర్రి నాగరాజు



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోకి కల్లుమరి గ్రామానికి చెందిన సర్పంచ్ నాగరాజును గురువారం తెదేపా కన్వీనర్ గా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త నపై నమ్మకంతో పార్టీ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు కు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధులకు ఇంటింటికి రేషన్ పంపిణీ



గాండ్లపెంట, మేజర్ న్యూస్:మండల వ్యాప్తం గా ఉన్నటువంటి వృద్ధు లకు, వికలాంగులకు గురువారం ఇంటింటికి రేషన్ పంపిణీ చేయ డం జరిగిందని సి ఎస్ డి టి వాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభు త్వం వృద్ధులకు, వికలాంగులకు చౌక ధాన్య డిపోలో నిత్యావసర సరుకులు తీసుకోవాలంటే ఇబ్బం దులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం అలాంటి వారికి చౌక ధాన్యపు డీలర్లు వృద్ధులు,వికలాంగుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించడం జరి గింది. మండల వ్యాప్తంగా 24 చౌక ధాన్యపు కేంద్రాలలో వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి వారి వేలిము ద్రలను తీసుకొని ఇంటింటికి నిత్యావసర సరుకులను సరఫరా చేయడం జరుగుతోం దని సిఎస్‌టిడి తెలిపారు. వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడన వసరం లేదని, తమ ఇంటి వద్దకే రేషన్ బియ్యాన్ని అందిస్తా మని ఆమె సూచిం చారు. మండలంలోని చౌక ధాన్యపు డీలర్లు పలువురికి ఇప్పటికే రేషన్ పంపిణీ చేసినట్లు తెలిపారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు..

**– డిఎంహెచ్ఓ డా. ఈ.బి.దేవి**

**అనంతపురం, మేజర్ న్యూస్:** జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవనిజిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారిణీ డా.ఈ.బి. దేవి హెచ్చరించారు. గురువారం ఉదయం జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలోని తన చాంబర్ లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ జిల్లాలో జరుగుతున్న భ్రూణహత్యల గురించి ఆరాదీశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ లు ,డయాగ్నెట్టిక్ సెంటర్ లు అనుమతి లేకుండా నడుపుతుంటే వాటిపై ప్రభుత్వ నిబంధన మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఎట్టిపరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ



పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డిఎంహెచ్ఓ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షల నేరమని ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసే విధంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధమాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే అనంతపురం ప్రధాన కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554- 288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో డా.నారాయణస్వామి, డా.నివేదిత డా. రవికుమార్, డా .శ్రావణి, టీబీ అండ్ ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా . అనుపమ జేమ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్.డి. టి ప్రతినిధి డా. దుర్గేశ్ , ఎన్జీవో హెడ్స్ రామ్మోహన్, ఐసిడిఎస్ ప్రతినిధి సంధ్య, డా. విష్ణుమూర్తి,, డెమో త్యాగరాజు,డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**– గంజాయిని రాష్ట్రానికి పరిచయం చేసిన పార్టీ వైసీపీ : మంత్రి సవిత**

**– యువత మాదక ద్రవ్యాలకు బానిస అవ్వడానికి పులివెందుల ఎమ్మెల్యే జగనే కారణం**

**– ఎన్డీఏ కూటమి ఏర్పడడంతో గంజాయిని పూర్తిగా నిర్మూలించాం**

**పెనుకొండ మేజర్ న్యూస్:** గంజాయిని రాష్ట్రానికి పరిచయం చేసిన పార్టీ వైసీపీ అని మంత్రి సవితమ్మ అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా దర్గా సర్కిల్ తెలుగు తల్లి సర్కిల్ వరకు మంత్రి సవితమ్మ విద్యార్థులు ,మహిళా సంఘాలు అధికారులు కలిసి నిర్వహించారు .ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మీడియాతో మాట్లాడుతూ సమాజానికి చెడు చేయాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. అందరూ కలసి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగ పని చేయాలంటు ప్రతిజ్ఞ చేయించారు,మాదక ద్రవ్యాలు వాడిన వారు తన అమ్మ,సోదరి,కూతురు అని చూడకుండా ఎన్నో




అఘాయిత్యాలకు పాటు పడ్డారని,గత ప్రభుత్వ హయంలో జగన్ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు కాకుండా మాదక ద్రవ్యాల ప్రదేశ్ గా మార్చారన్నారు. గత ప్రభుత్వంలో గంజాయి పంటలు వేసి,గంజాయిని పండించి యువత భవిషత్తుని నిర్వీర్యం చేసారని,ఇప్పటి ప్రభుత్వంలో గంజాయిని కట్టడి చేసామని,గత ప్రభుత్వం లో 11 వేల ఎకరాల్లో గంజాయి పండించిందన్నారు,మాదక ద్రవ్యాలు వాడిన,వాటితో వ్యాపారాలు చేసిన ఎంతటి వారినైనా వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి గురించి తెలీయక పంటలు పెట్టిన వారికి ఉపాధి చూపించి,సంఘ విద్రోహమైన మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళకుండా వారికి భవిత చూపిన ఘనత కూటమి ప్రభుత్వందని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు మహిళలు, మహిళా సంఘాల నాయకులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు , విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నగరంలో అవగాహన ర్యాలీ

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** నషా ముక్తి భారత్ కార్యక్రమంలో ర్యాహకులను సన్మానిం చారు. కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్. మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీల్లో విజేతల కు బహుమతులను అందజేసిన కలెక్టర్, ఎస్పీ. సమాజంలో పిల్లలు ఏమి చేస్తున్నారు.. ఎవరితో ఉన్నారో తల్లిదండ్రులు పరిశీలించాలి అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు తాను పాడేరులో పనిచేస్తున్న సమయంలో డ్రగ్స్‌కు ఓ యువకుడు బానిసై జైలు లోనే ఆత్మహత్య చేసుకున్నాడు అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. డ్రగ్స్ అమ్మినా కొన్నా జైలు శిక్ష తప్పదు.. ఒక్కో సమయంలో జిల్లా బహిష్కరణ కూడా ఉంటుంది అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం అని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. గతంలో పాల కోసం 20 నిమిషాలు దూరం నడిచి తెచ్చుకునే వాళ్లం అని ఇవాళ హెూమ్ డెలివరీ యాప్ లో బటన్ నొక్కితే అన్ని ఇంటికి వస్తున్నాయి అని యువతకు సమయం మిగిలిపోతుంది అని ఈ సమయాన్ని సద్వినియోగ చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ అన్నారు.

**'సూర్య' కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు**

# రోడ్డుకు అడ్డంగా వేసిన మెట్లు తొలగింపు


సూర్య




**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ప్రైవేట్ బస్టాండ్ సమీపంలో విఠల్ బిల్డింగ్ వారు అక్రమంగా రహదారిపై ఇనుప మెట్లు ఏర్పాటు చేసి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని ' నేటి దినపత్రిక సూర్య' లో 'రహదారికి అడ్డంగా మెట్లు ఏర్పాటు రాకపోకలకు అంతరాయం' అని ప్రచురించిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమంగా వేసిన మెట్లను తొలగించారు. ఈ సందర్భంగా మూడు రోజుల క్రితం గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిత్యం రద్దీగా ఉండే రహదారిపై ఇనుప మెట్లు ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం కల్పిస్తున్నారు అన్న విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పందించి వెంటనే రహదారిపై ఏర్పాటు చేసిన ఇనుప మెట్ల తొలగించాలని కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ ఆదేశాల మేరకు అక్రమంగా రహదారిపై వేసిన ఇనుప మెట్లు తొలగించి రాకపోకలకు సౌకర్యం కల్పించారు.రహదారిపై ఏర్పాటు చేసిన ఇనుప మెట్లు తొలగించడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



## అనారోగ్యంతో మృతి చెందిన డిటిసి సి.ఐ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మృతి చెందిన అనంతపురం డి.టి.సి సి.ఐ పవన్ కుమార్ కుటుంబాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న గురువారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి నివాళులర్పించారు. ఈయన పోలీసుశాఖలో 1998 సంవత్సరం ఎస్సైగా చేరారు. శ్రీ సత్య సాయి జిల్లాలో రొద్దం, సోమిందేపల్లి మండలాలలో విధులు నిర్వహించారు. పదోన్నతిపై ఈయన పుట్టపర్తి నుండి అటాచ్మెంట్ తో ప్రస్తుతం సి.ఐ గా అనంతపురం డి.టి.సి లో పని చేస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ అనంతపురంలోని ద్వారక విలాస్ వద్ద ఉన్న వారి స్వగృహానికి వెళ్లి,భార్య పుష్పావతి, ఇద్దరు కొడుకులను పరామర్శించి జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం గౌరవ వందనం చేసి పార్థివదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలకు తక్షణం సాయం కింద 75 వేల రూపాయలను ఎస్పీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎస్పీతో పాటు, ఆర్ ఐ వలి, పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్య కుమార్, జిల్లా/రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్,సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, ఏఆర్ ఏఎస్ఐ షౌకత్ అలీ పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి




**ధర్మవరం మేజర్ న్యూస్:** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని తహసీల్దార్ సురేశ్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ధర్మవరం వన్ టౌన్, టూటౌన్ పోలీసుస్టేషన్ ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సురేశ్ కుమార్, ఎం ఈఓ గోపాల్ నాయక్, టూటౌన్ సీఐ రెడ్డప్ప, రూరల్ సీఐ ప్రభాకర్, ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామరావు, ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రమణి,లు విద్యార్థులు, ప్రజలతో కలిసి కాలేజ్ సర్కిల్ నుంచి కళాజ్యోతి, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీసర్కిల్ వరకు వెళ్లి తిరిగి కళాజ్యోతి సర్కిల్‌కు చేరుకుని మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... డ్రగ్స్ అక్రమ రవాణా వాడకంపై ప్రత్యేక నిఘాఉంచామని, వాటి వాడకంపై ఉక్కుపాదం మోపుతామన్నారు. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని మత్తు పదార్థాల వాడకం వల్ల అనర్థాలకు దారితీస్తున్నది. ఆరోగ్యకరమైన సమాజం కోసం డ్రగ్స్‌ను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలన్నదేప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఆర్డీఓ కార్యాలయంలో ఏఓఖతిజన్ కుబ్రా, వీఆర్ఓ రవిశేఖర్‌రెడ్డి, న్యాయవాది బాలసుందరి పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే రేషన్ బియ్యం పంపిణి

**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వృద్దులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలన్న లక్ష్యంతో వారి ఇంటి వద్దనే బియ్యం అందించారు. ఈ మేరకు గురువారం పీఆర్టీ వీధిలో తహసీల్దార్ సురేశ్,వీఆర్ ఓ రవిశేఖర్రెడ్డి, టిడిపి అధ్యక్షుడు పరిసే సుధాకర్, నాయకులుమాధవరెడ్డి, డీలర్ అనిల్ కుమార్లు వృద్ధురాలి ఇంటి వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని అందజేశారు. అనంతరం తహసీల్దార్ సురేశ్ మాట్లాడుతూ... వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యాన్ని అందించాలని, ప్రకటించింది. ఈ క్రమంలోనే ఇంటివద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరిగిందిన్నారు. డీలర్లు కూడా ప్రతి వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకు వెళ్లి తప్పని సరిగా బియ్యం పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా జూలై 1వతేదీ నుండి 15వతేదీ వరకు కార్డు లబ్దిదారులు దుకాణాలు వద్దకు వెళ్లి, నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్నారు.

# కాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య పూజలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీస్వ యంభు కాలభైరవస్వామి ఆలయంలో బుధవారం రాత్రి అమావాస్య పూజలు నిర్వహించారు అర్చకులు ధనుంజయ ఆచారి తెలియజేశారు. పెద్ద ఎత్తున పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పూజారి అర్చనలు, అభిషేకాలు చేశారు. కాలభైరవస్వామి ఉత్సవ మూర్తికి అమావాస్యగడియల్లో కుష్మాండ దీనోత్సవాన్ని ప్రారంబించారు. పలుప్రాంతాల నుంచి భక్తులు అదికంగా తరలివచ్చి ఆలయం ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

# డ్రగ్స్‌ను తరిమి వేద్దాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రపంచాన్ని పిడిస్తున్న మారకద్రవ్యలను తరిమి వేసి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. ప్రపంచ మారకద్రవ్యల వ్యతిరేక దినోత్సవ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రం జరిగే మాదక ద్రవ్యాలు నివారణ ర్యాలీలో పాల్గొనడానికి గోరంట్ల నుండి పెనుగొండ కు కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. పట్టణంలోని సచివాలయం వద్ద సమావేశం అయి మారక ద్రవ్యలకు వ్యతిరేకం నినాదాలు చేశారు. వీరికి కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి మండల నాయకులు నిమ్మల శ్రీధర్ వారి ఆధ్వర్యంలో భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్ నరేష్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఉత్తమరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అజంతుల్లా, మైనారిటీ యువ నాయకులు ఉమర్ ఖాన్,కురుబ మహేంద్ర, దేవాంగం శ్రీనివాసులు, ఉస్మాన్, మాజీ వార్డు మెంబర్ పసుపులేటి శ్రీనివాసులు, నరేష్ యాదవ్, రోహిత్, సుబహాన్, కాంగారెడ్డి పల్లి ఆది, బోయనాగమణి, గాండ్ల భారతి, బొబ్బిలి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# 29 న గంగమ్మకు బోనం సమర్పించనున్న గంగపుత్రులు



**రామగిరి మేజర్ న్యూస్:** ఈనెల ఆదివారం మండలంలోని గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో ఆషాడ మాస బోనం, జాతరను నిర్వహించనున్నట్లు గంగపుత్రులు తెలియజేశారు. ఉత్సవాల్లో భాగంగా బోనం పూజా కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించడానికి గంగమ్మ దేవాలయాల కమిటీ సిద్ధమైంది. జాతర బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాటు బోనాన్ని సమర్పించనున్నారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో బోనాల జాతర గంగపుత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకుంటారు. గంగపుత్రుల ప్రతి ఇంటి నుంచి బోనాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం ఆచారం అని కమిటీ నిర్వాహకులు తెలిపారు అలాగే ఆషాడ మాసం అంతా అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

# పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

**- జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు రామప్ప నాయక్**



**కూడేరు మేజర్ న్యూస్:**–కూడేరు మండల కేంద్రంలోని ఎంపీ యుపి ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు రామప్ప నాయక్ గురువారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ. జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ ఆదేశాల మేరకు నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అనాధలకు వృద్ధులకు చీరలు, బెడ్ షీట్లు, విద్యార్థులకు నోటు పుస్తకాలు అనేకమైన సేవా కార్యక్రమాలు జైభీమ్ రావ్ భారత్ పార్టీ తరపున నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు రామప్ప నాయక్,కళ్యాణ్ దుర్గం నియోజవర్గం ఇంచార్జ్ హెచ్ వెంకటేసులు తదితరులు పాల్గొన్నారు..

# డ్రగ్స్ జోలికి వెళ్ళవద్దు.. భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు



**- డ్రగ్స్ పై అవగాహన కల్పించిన అధికారులు**

**తాడిపత్రి,మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నుండి అశోక్ పిల్లర్ వరకు తాడిపత్రి పోలీసులు దాదాపు వెయ్యి మంది విద్యార్థులతో కలసి మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అశోక్ పిల్లర్ సర్కిల్ నందు విద్యార్థులందరూ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ పై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అందమైన జీవితాన్ని గడపాలని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, మండల విద్యాధికారి నాగరాజు, డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్, సిఐలు సాయి ప్రసాద్, శివగంగాధర్ రెడ్డి, ఈరన్న, ఎస్సైలు ధరణి బాబు, గౌస్ బాషా, ఆంజనేయులు, మరియు రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైదుగోళంలో వ్యక్తి దారుణ హత్య



**లేపాక్షి, మేజర్ న్యూస్:**లేపాక్షి మైదుగోళం గ్రామంలో వ్యక్తి దారుణ హత్యకు గురై య్యాడు. వివాహేతర సంబంధం కారణమే హత్యకు దారీ తీసిం దని పోలీసులు పేర్కొ న్నారు. మైదుగోళం గ్రామానికి చెందిన రవి కుమార్ (37) అను వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఆనంద్ భార్యతో గత కొద్ది నెలలుగా వివాహేతర సంబందం ఉందని ఆనుమానంచిన ఆనంద్ అతని సోద రుడు గోవిందప్పతో కలిసి హత్య చేయడానికి కుట్ర పన్నారు. మంగళ వారం రాత్రి మైదుగోళంలోని లింగప్ప అనే రైతు తోటలో పార్టీ పెట్టు కుందామని ఇద్దరు కలిసి రవికుమార్ నీ అక్కడికి పిలుపించు కున్నారు. ముగ్గురు కలిసి మద్యం సేవించి మత్తులో వున్న రవి కుమార్ పై నిందితులు ఇద్దరు వేటకొడవలితో అతి కిరాతంగా నరికడంతో తల, మొండెం వేరైయింద న్నారు. అనంతరం ఆ శవాన్ని దగ్గర్లో ఉన్న నీటి గోతిలో దాచి పెట్టడం జరిగింద న్నారు. అయితే హత్య జరిగిన మరుసటి రోజు బుధవారం మృతుని తండ్రి అశ్వత్తప్ప నిందితులపై అను మానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని విచారించడంతో శవం ఎక్కడ దాచారో తెలుసుకుని శవాన్ని గుర్తించారు. రవికుమార్ భార్య గీత ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని శవంను హిందూపురం ఆసుపత్రికి తరలిం చారు. మరిన్ని వివ రాలు పోలీసు దర్యాప్తులో తేలాల్సి వుందని ఆయన పేరర్కొన్నారు.

# నిరాశ్రయులకు ఇంటి వద్దకే రేషన్

**తహసిల్దార్ లక్ష్మీ నరసింహం**

**అమరపురం మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని రేషన్ షాపు డీలర్ లు 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు, వికలాంగులకు, 100% మంచానికి పరిమితమైన వారికి అలానే ఇందులో అంత్యోదయ లబ్ధిదారుల ఉన్న వారికి కూడా వారి వారి ఇంటి వద్దకు తీసుకెల్లి రేషన్ డీలర్లు రేషన్ అందిస్తారని స్థానిక తాసిల్దార్ లక్ష్మీనరసింహం ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు ఈ రేషన్ పంపిణీ వృద్ధులకు పంపిణీ చేస్తారని ఆ మేరకు జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని ఆయన తెలిపారు.



## కసాపురం రిజర్వాయర్‌ను హంద్రీనీవా నీటితో నింపాలి – సిపిఐ నాయకులు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ మండల పరిధిలోని కసాపురం రిజర్వాయర్ ను హంద్రీనీవా నీటితో నింపాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, పట్టణ రూరల్ సహాయ కార్యదర్శిలు రామాంజనేయులు యాదవ్, ఎస్ఎండి గౌస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం, సంఘాల, దోసులోడికి ఇతర గ్రామాలకు త్రాగునీరు ఇబ్బంది ఉండడం వల్ల 2001లో ప్రభుత్వం 16 ఎకరాలులో 9 ఎకరాలు విస్తీర్ణతో రిజర్వాయర్ను ఏర్పాటు చేయడం జరిగింది. తక్కిన 7 ఎకరాలు వాటర్ ఫిల్టర్ ప్లాంట్, ఆఫీసు నిర్వహణకు వాడుకున్నారు. నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసి, దూరంగా వెళుతున్న తుంగభద్ర కాలువ నుండి కసాపురం రిజర్వాయర్కు నీరు నింపేవారు. తుంగభద్ర నీరు ఆగిన తరువాత, ఆనాటి నుండి రిజర్వాయర్ వైపు నాయకులు, అధికారులు గాను చూడలేదు. అందుకు నిరసనగా మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టి డం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఉమర్ భాష, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షులు ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట నాయక్, ఆటో యూనియన్ పట్టణ గౌరవాధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నాయకులు నందకిషోర్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి అఖిల్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు మనీ, ఆటో యూనియన్ పట్టణ సహాయ కార్యదర్శి సూరి, సిపిఐ నాయకులు గురు స్వామి, వినోదు, రోహిత్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు యశ్వంతు, శివ, సాయి, పునీత్, పప్పీ శివ, సిపిఐ నాయకులు గడ్డం భాష, కత్తి శీన, నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



పామిడి, మేజర్ న్యూస్: విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు గురికావద్దని తహసీల్దార్ షర్మిల పేర్కొన్నారు. పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం, ప్రభుత్వ జూని యర్ కళాశాల విద్యార్థులతో గురువారం మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురష్కరించుకొని విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. పాఠశాల, కళాశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ విద్యార్థులు పలు నినాదాలు చేస్తూ ర్యాలీ ని ర్వహించారు. అంబేద్కర్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలియజేశారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఏర్పడే పర్యవసానాలు, నష్టాలు, వాటి నివార ణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం పీడీఓ తేజోత్స్న, పామిడి సీఐ యుగంధర్, గుత్తి ఎక్సైజ్ సీఐ ఉమాదేవి, ఎస్ఐ గో పాల్, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజన చైతన్య వేదిక కమిటీ ఎంపిక

అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 26: మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ స్మృతి వనం నందు బహుజన చైతన్య వేదిక తాలూకా మరియు మండల కమిటీల ఎంపికను బహుజన చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపకలు అధ్యక్షులు డాక్టర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాయలసీమ జోనల్ డివిజనల్ ప్రధాన కార్యదర్శి ఏ నారాయణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రోద్దం బాబు, ప్రసాదులు హాజరయ్యారు. ఇందులో తాలూకా కమిటీ అధ్యక్షులుగా ఉదుగురు ఆటో తిప్పయ్య, తాలూకు ఉపాధ్యక్షుడిగా టి శంకర్, మధు, మంజునాథ్, తాలూకా జనరల్ సెక్రటరీగా ఎల్లోటి హనుమంతు, తాలూకా కార్యదర్శిగా తిప్పే హనుమంతు, తాలూకా జాయింట్ సెక్రెటరీగా గుడిబండ రవిలు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా జి ప్రసాద్, కేంచప్ప, నరసింహప్పలను ఎంపిక చేశారు. అదేవిధంగా అమరాపురం మండల కమిటీ అధ్యక్షులుగా వీరాపురం సురేష్, ఉపాధ్యక్షులుగా హల్కూర్ కరియన్న, భూతరాజు ,రాజేష్, ప్రధాన కార్యదర్శిగా నిదురఘట్ట మంజునాథ్, కార్యదర్శులు గా అమరాపురం సిద్దేశ్వర, వలస కుమార్, విరప సముద్రం రాజప్ప, సమన్వయకర్తగా గౌడనుకుంట రామచంద్రప్ప, మండల మైనార్టీ అధ్యక్షులుగా హి దాయత్, ఉపాధ్యక్షులుగా పిఓపి దాదా పీర్, ఇర్ఫాద్ మండల ఈసీ మెంబర్లుగా కాచి కుంట హనుమంతరాయ, కాచికుంట నితిన్, రాజు, నవీన్ ,నరసింహామూర్తిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.



# ప్రతి ఒక్కరికి బ్యాంకింగ్ సేవలు..

### – జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఆర్థిక సమగ్రతకై సమగ్ర కార్యాచరణ రూపొందించి, ప్రతి ఒక్కరికి బ్యాంకింగ్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధ్యక్షతన క డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ ( బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఆర్థిక సమగ్రత పథకాలైన ప్రధాన మంత్రి జనధన్ యోజన , ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన , ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , అటల్ పెన్షన్ యోజన వంటి ఆర్థిక స్వావలంబన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పన, ఇటీవలి కాలంలో ఉపయోగించని ప్రధాన మంత్రి జనధన్ యోజన ఖాతాల కోసం వివరాల పునఃసమీక్ష (రీ వెరిఫికేషన్), బ్యాంకు సౌకర్యం లేని గ్రామాలకు బ్యాంకు సేవలను విస్తరించడం తదితర అంశాలపై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జనధన్ యోజన , ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , అటల్ పెన్షన్ యోజన వంటి ఆర్థిక స్వావలంబన పథకాలపై ప్రజలకు వచ్చే జులై 1 వ తేది నుండి సెప్టెంబర్ 30 వరకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఇటీవలి కాలంలో ఉపయోగించని ప్రధాన మంత్రి జనధన్ యోజన ఖాతాల కై, బ్యాంకు ఖాతా లేని వారికి కొత్త ఖాతాల ప్రారంభించడం, లబ్ధిదారుల నమోదు అటల్ పెన్షన్ యోజన కింద నమోదు కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. జన్ సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు 2015 లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన రి జన్ సురక్ష పథకాలు దేశవ్యాప్తంగా కోట్లాదిమందికి ప్రయోజనం చేకూర్చుతున్నాయన్నారు. ఈ పథకాల ప్రధాన ఉద్దేశ్యం ప్రతి అర్హులైన పౌరునికి, ముఖ్యంగా పేదలు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, తక్కువ వార్షిక ప్రీమియంగా కేవలం రూ.456 లు చెల్లించడం ద్వారా ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించినచో రూ.2 లక్షల బీమా లబ్ధిని పొందగలుగుతారన్నారు. సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి, ఈ ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలకంగా పనిచేయాలన్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ 5,000 మందికి పైగా జనాభా కలిగిన కానీ బ్యాంకింగ్ సౌకర్యం లేని ఆమడగురు మండలం తుమ్మల, ధర్మవరం మండలంలోని రాయలచెర్వు, హిందూపురం లోని చలివెందుల, మాలుగురు, మడకశిర లోని ఆమీదాలగొంది, ముదిగుబ్బ లోని గుంజేపల్లి, దొరిగల్లు, పరిగి లోని మొద, రామగిరి లోని నసనకోట, రోళ్ల లోని బొమ్మగుండన, తలుపుల లోని పెద్దనవారిపల్లి, తనకళ్ళు మండలం లోని కొక్కంటి తదితర 12 గ్రామాలను గుర్తించిందని, ఈ గ్రామాల్లో వీలైనంత త్వరగా బ్యాంకు శాఖలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ముందుగా డిసిసి, సమావేశంకు సంబంధించిన అజెండా, వివరాలను జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఏవి.రమణ కుమార్ అజెండా వివరాలను కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ ఏపిఎం రాజశేఖర్, నాబార్డు డిబిఎం అనురాధ, రూడ్ సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇండస్ట్రీస్ జిఎం నాగరాజు, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఏడిసీసీ, ఏపీజీబీ, యాక్సిస్ తదితర బ్యాంకర్లు, అధికారులు పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాల ప్రీ ప్రైమరీ తరగతి గదులు సీజ్

### – ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న భాష్యం పాఠశాలపైన చర్యలు తీసుకోవాలి – పీడీఎస్‌యు

హిందూపురం మేజర్ న్యూస్ : పట్టణంలోని పలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలు పాటించకుండా సరైన పూర్తి అనుమతులు లేకుండా నడుపుతూ ఉన్నారని పీ డీ ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి అన్నారు. హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న భాష్యం పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా భాష్యం పాఠశాలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎల్ కె జీ, యూకేజీ తరగతులు నిర్వహిస్తూ ఒక్కొక్క విద్యార్థి దగ్గర 25 వేల నుంచి 28 వేల వరకు ఫీజులు వసూలు చేస్తూ తల్లి తండ్రులను మోసం చేస్తున్నాం న్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా వేల రూపాయల ఫీజులు వసూలు చేయడం సరికాదని విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు. దానితోపాటు ఇక్కడే పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, టై, షూ, బ్యాగులు పాఠశాల పేరుతో ముద్రించి ఇక్కడే కొనాలని దాదాపుగా 5000 రూపాయలు ఫీజులను వసూలు చేస్తున్నారు. ఈ రకంగా విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలో నోటీసు బోర్డును పెట్టి అందులో ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల క్వాలిఫికేషన్ నమోదు చేయాలనీ ఈ పాఠశాలలో నోటీస్ బోర్డ్ లేకుండానే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ రకంగా విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా నడుపుతున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గంగప్ప కు సమాచారాన్ని




విద్యార్థి సంఘం నాయకులు ఇవ్వగా వారు వెంటనే స్పందించి ఎల్ కె జీ,యూకేజీ నిర్వహిస్తున్న గదులను సీజ్ చేసి ,ఈ పాఠశాలకు అనుమతులు లేవని రేపటి నుంచి తరగతులు నిర్వహించకూడదని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని భారీ మొత్తంలో ఫైన్ లు విధించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నందీష్ ,పట్టణ నాయకులు అనుదీప్, మహేష్, ఫణి ,గంగరాజు, అంజి పాల్గొన్నారు.

## నూతన మండల కన్వీనర్‌గా కృష్ణమూర్తి

అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 26: మండల నూతన అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దేవగానపల్లి ఈ కృష్ణమూర్తి నియమించబడ్డారు. గతంలో మాజీ ఎంపీపీ గా, మాజీ వైస్ ఎంపీపీ గా, గతంలో రెండు సంవత్సరాలు కన్వీనర్ గా, గత హాస్పిటల్ కమిటీ చైర్మన్గా, గత బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా పార్టీకి సుదీర్ఘకాలం సేవ చేసిన ఘనత ఉన్నది. ఆయన మాట్లాడుతూ ఈ బాధ్యత అప్పగించిన పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, ఎంపీ పార్థసారథి కు, నియోజకవర్గ శాసనసభ్యులు రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కు, మాజీ కన్వీనర్లకు, సీనియర్ నాయకులకు, ముఖ్య నాయకులు ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసి, మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల్ తెలుగుదేశం



పార్టీ కమిటీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, బూత్, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, ఉపస ర్పంచులు, వార్డ్ మెంబర్స్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఆయకట్టు అధ్యక్షులు, డైరెక్టర్లు, డీలర్ సంఘం అధ్యక్షులు, డీలర్లు, పార్టీ అనుబంధ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నూతన మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి ధన్యవాదాలు తెలిపారు.



## విలేజ్ హెల్త్ క్లినిక్‌లో షుగర్ టెస్ట్ ఏర్పాటు చేయాలి

శింగనమల,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం అందించారు. నియోజవర్గంలోని ఆరు మండల కేంద్రాలలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ లలో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు షుగర్ టెస్ట్ లు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి విలేజ్ క్లినిక్ లలో సిబ్బందిని అందుబాటులో వుంచాలని బయట క్లినిక్‌లలో షుగర్ టెస్ట్ చేపించు కోవాలంటే 500 ఖర్చు అవుతున్నదని తెలిపారు.టెస్ట్ చేయించుకోవాలంటే దూర ప్రాంతంలోని టౌన్ కు పోయే పరిస్థితి ఏర్పడుతున్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాము ,రామిరెడ్డి, నరసింహారెడ్డి, అయ్యప్ప, రమేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## స్వామి సహజానంద సరస్వతి ఆశయాలు కొనసాగించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,అఖిల భారత కిసాన్ సభ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వామి సహజనంద సరస్వతి వర్ధంతిని గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం కు పూలమాల వేసి నివాళులర్పించారు. రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ.కాటమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరై మాట్లాడుతూ స్వామి సహజానంద సరస్వతి 1889లో బీహార్ రాష్ట్రంలో జన్మించి రైతాంగ సమస్యలను చూసి అఖిల భారత కిసాన్ సభను 1936 లో రైతులను కూడా స్వాతంత్రం పోరాటంలో భాగస్వామ్యం చేయాలని ఉద్దేశంతో అనేక రైతాంగ సమస్యల పైన పోరాటాలు చేసి మొట్టమొదటి అఖిలభారత కిసాన్ సభను లక్నో నగరంలో మొట్టమొదటి సభ నిర్వహించారన్నారు. ఆ సభకు జవహర్ లాల్ నెహ్రూ హాజరయ్యారని, సభలో అఖిల భారత కిసాన్ సభ మొట్టమొదటి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారన్నారు. ఏ ఆశయ సాధన కోసం అయితే అఖిల భారత కిసాన్ సభ ఏర్పాటు చేశాడో అప్పటినుంచి రైతాంగ సమస్యల పైన, పంటలు గిట్టుబాటు ధర కోసం పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎం.రాము,జిల్లా రైతు సంఘం నాయకులు ఎం. రమేష్, రాకెట్ల రాము, భాష, బాబు,తిరుపతయ్య, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని ఉరితీయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తాలూకా ఓ మండలం లో మూడు సంవత్సరాల దళిత చిన్నారిపై కామంతో కళ్ళు మూసుకుపోయిన 25 సంవత్సరాల వయసు గల వ్యక్తి అత్యాచారం చేయడం అతి హీనమైన చర్య అని, ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై మహిళల,పైన చిన్నారుల పై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, చిన్నారిపై అత్యాచారం చేసిన నిందితుడిని ఉరితీయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మద్యము గంజాయి మద్యలో యువత పెడదారి పడుతూ చిన్నారులు పైన అగత్యాలకు పాల్పడుతున్నారు. గంజాయిని వెంటనే ప్రభుత్వము నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఐదవ తరగతి ప్రవేశాలకు 28న జరగాల్సిన కౌన్సిలింగ్ వాయిదా

**– అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే. జయలక్ష్మి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో మిగులు సీట్ల ప్రవేశాలకు బ్రాగ్ సెట్ లో మెరిట్ ఆధారంగా ఈనెల 28 నిర్వహించాల్సిన కౌన్సిలింగ్ ను రాష్ట్ర గురుకుల సొసైటీ అధికారుల ఆదేశాల మేరకు వాయిదా వేస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి కౌన్సెలింగ్ నిర్వహించాలని యోచిస్తోందని, ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని, తదుపరి రాష్ట్ర అధికారుల కౌన్సెలింగ్ తేదీని ప్రకటించగానే పత్రికల ద్వారా సమాచారం తెలియజేస్తామన్నారు. సీట్ల కేటాయింపు పూర్తిగా మెరిట్ ప్రకారమే జరుగుతుందని, కౌన్సిలింగ్ పూర్తయ్యాక ఎక్కడైనా కాలేజీ సీట్లు మిగిలితే, ఆ సీట్లకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఏర్పడిన కమిటీల ద్వారా మాత్రమే ఖాళీలను మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని కోఆర్డినేటర్ కే జయలక్ష్మి తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**– హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మడకశిర మేజర్ న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న , పెనుకొండ సబ్ డివిజన్ డి.ఎస్.పి ఆదేశాల మేరకు గురువారం స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్దనుండి అంబేద్కర్ సర్కిల్ వరకు విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలతో డ్రగ్స్ నిర్మూలనపై . ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు మానవహారం ఏర్పడి డ్రగ్స్ నిర్మూలన అదేవిధంగా డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ వాడకూడదని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐలు నగేష్ బాబు, రాజకుమార్, అన్ని మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి



కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన డిటిసి సిఐ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**– ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ జగదీష్**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనారోగ్యంతో మృతి చెందిన అనంతపురం డి.టి.సి సి.ఐ పవన్ కుమార్ మృతదేహానికి ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈయన పోలీసుశాఖలో 1996 సంవత్సరం ఎస్సైగా చేరారు. ప్రస్తుతం ఈయన సి.ఐ గా అనంతపురం డి.టి.సి లో పని చేస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈయనకు భార్య పుష్పవతి, ఇద్దరు కొడుకులు ఉన్నారు. బంధువులు, స్నేహితులు, అధికారులు, బ్యాచిమేట్ల సందర్శనార్థం ఈయన మృతదేహాన్ని స్థానిక ద్వారకా విల్లాస్ సమీపంలోని స్వగృహంలో ఉంచారు. పలువురు పోలీసు ఉన్నతాధికారులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం నూరిపోశారు. సౌమ్యుడు, వివాద రహితుడైన సి.ఐ పవన్ కుమార్ మృతి అటు కుటుంబ సభ్యులు,



బంధువుల్లోను... ఇటు సహచర పోలీసు వర్గాల్లోను విషాదం నింపింది. అనంతరం పిల్లిగుండ్లకాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, సి.ఐ లు దేవానంద్ , శేఖర్ , ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా/రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్ పాల్గొన్నారు.

## కూటమితోనే సంక్షేమం, అభివృద్ధి..

**– మైనారిటీ రాష్ట్ర విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫీ..**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృద్ధి రెండిటికి ప్రాముఖ్యత ఇస్తోందని టిడిపి రాష్ట్ర మైనార్టీ విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫీ అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వృద్ధాప్య, వితంతు పెన్షన్ రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేశారన్నారు. ఆగస్టు15 నుంచి మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని టిడిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫీ తెలిపారు.

## కదిరి వ్యవసాయ శాఖ ఏడిఏగా జే. సనావుల్లా

కదిరి, మేజర్ న్యూస్ : ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీలలో భాగంగా కదిరి వ్యవసాయ శాఖ ఏడిఏగా జే. సనావుల్లా బదిలీపై వచ్చారు. గురువారం స్థానిక ఏడిఏ



కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏడిఏ గా పని చేస్తున్నా సత్యనారాయణ బదిలీ కాగా ఆయన స్థానంలో జే. సనావుల్లా బదిలీపై రావడం జరిగింది. బాధ్యతలు చేపట్టిన ఏడీఏకి వ్యవసాయ శాఖ అధికారులు అభినందనలు తెలియజేశారు.

## పీఎస్వోలకు రిఫ్రెష్ కోర్సులు

**రిఫ్రెష్ కోర్సులు ప్రారంభించిన ఏ.ఆర్ అదనపు ఎస్పీ**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లాలోని పీఎస్వోల కు( గన్ మేన్ లు) ఆరు రోజుల పాటు రిఫ్రెష్ కోర్సులు ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన రిఫ్రెష్ కోర్సులను ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆరు రోజుల పాటు స్థానిక డి.టి.సిలో నిర్వహించనున్నారు. ఫిట్ నెస్ , ముందస్తు జాగ్రత్తలు, డూస్ డోంట్స్ , వెపన్ పై పరిజ్ఞానం, ఫైరింగ్ , తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ లు జాఫర్ , బాబ్జాన్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మోడల్ ప్రైమరీ స్కూల్లో పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మాధవి, రమేష్ లకు గురువారం ఎంఈఓ లు కృష్ణానాయక్, శ్రీనివాసులు సన్మానించడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో పనిచేసే మాధవి కటారుపల్లి పాఠశా లకు, రమేష్ కదిరి రూరల్ అల్లిపూర్ తాండ వద్ద పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి శాలువలు కప్పి, పూల మాలతో సత్కరించి వారు అందించిన టువంటి సేవల పై కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఆంధ్రప్రదేశ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

### – 20వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీకి రాష్ట్ర జట్లు

అనంతపురం మేజర్ న్యూస్ : హర్యానాలోని పంచాకులలో జరుగనున్న 20వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిత్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జట్టు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. బాలుర విభాగంలో ఎస్.ఆరోన్ రోనల్ డిన్ హెూ, వి.విజ్ఞానందరెడ్డి (అనంతపురం) కె.తను శ్రీ (అనంతపురం), ఎమ్.రేవంత్, బి.మురళీ నాగ వెంకట కార్తీక్, పీ.వి.చిన్వాస్ (ఎన్టీఆర్ జిల్లా), షేక్ తాంజీల్ (కృష్ణాజిల్లా), ఎమ్.సుధనవ్ రవి నందన్ (నెల్లూరు), ఎస్.చరణ్ కుమార్ (గుంటూరు), బాలికల విభాగంలో ఏ.శ్రీ వైశాలి, సిహెచ్.గీత ప్రీతి (కృష్ణాజిల్లా), సిహెచ్.చైతన్య శ్రీ (తిరుపతి), సీహెచ్.అంజుప్రియ, ఆర్.హాసీని (గుంటూరు), ఎమ్.మోక్ష (కడప), కె.తను శ్రీ (అనంతపురం)లు ఎంపికయ్యారు.

## ప్రతి దుకాణదారుడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### – పట్టణ సీఐ శివ రాముడు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :స్థానిక జాతీయ రహదారికి ఇరు వైపులా దుకాణదా రులు, రద్దీ అధికంగా ఉండే బస్టాండు పరిసర ప్రాంతాలలోని వ్యాపారులు, హెూటల్ నిర్వాహకులు, తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పట్టణ సీఐ శివరాముడు వ్యాపారులకు తెలిపారు, రద్దీ ప్రదే శాలలోనూ , ప్రయా ణికులు, పాదాచా రులు అధికంగా సంచరించే బస్టాపుల వద్ద గల దుకాణదా రులు తమ దుకాణాల భద్రత, పరిసర ప్రాంతాల పరిశీలన కోసం ఉపయోగ పడేలా సీసీ కెమె రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పా టు ద్వారా దొంగతనాలు, వాహనాల చోరీలు, అరికట్టడానికి అవకాశం ఉంటుందని ఏదేని అనుకోని సంఘటనలు జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు సంచరించిన వారిని తక్షణమే గుర్తించడానికి సీసీ కెమెరాలు సహాయప డతాయన్నారు. తమ దుకాణాల భద్రత, సమాజ శ్రేయస్సు నిమిత్తం సీసీ కెమెరాల అవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు, సీసీ కెమెరా లను తమ దుకాణాలను, దుకాణాల ఆవరణలోనూ నిగా ఉంచేలా ఏర్పాటు చేసుకోవాల న్నారు, గురువారం సిబ్బంది తో కలిసి దుకాణాల వద్దకు వెళ్లి వాటి యజమానులకు వీటి ఏర్పాటు ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర – ఆరోగ్యాంధ్ర స్వర్ణ ఆంధ్ర గోడ పత్రాలను విడుదల

### – డియంహెచ్ఓ డా. ఈ బీ దేవి




అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బీ దేవి ఆ శాఖ కార్యాలయం తన ఛాంబర్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర – ఆరోగ్యాంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం కు సంబంధించిన ప్రజల అవగాహన కోసం ముద్రించిన గోడ పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా వుంచుకోవడం ద్వారా దోమల నివారణ తో పాటుగా అనేక వ్యాధులు రాకుండా నివారించ వచ్చని తెలిపారు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు సిబ్బంది ఈ కార్యక్రమం పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా శ్రీనివాసరెడ్డి , డాక్టర్ విష్ణుమూర్తి , డా నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా

# చట్ట రీత్యా నేరం : సీఐ

శింగనమల,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా చట్ట రీత్యా నేరమని,మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, నిల్వ ఉంచిన,అక్రమ రవాణా చేసిన 10 సంవత్సరాల జైలు శిక్ష తప్పదని శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. విద్యార్థులు మంచిని, చెడును తెలుసుకొని డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా యువత ఉండాలని సమాజంను మారకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల మండల కేంద్రంలో గురువారం మండల అధికారులు, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ లో మానవహారం ఏర్పాటు చేసి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది.ఈర్యాలీలో శింగనమల సీఐ కౌలుట్లయ్య,తహశీల్దార్ శేషారెడ్డి,ఎంపీడీఓ భాస్కర్ ,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ,ఏస్ఐ విజయ్ కుమార్ ,ఎంఈఓ నరసింహరాజు, ఏపియం ఈశ్వరయ్య,డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్, ఏఓ నాగభూషణరెడ్డి, ఏఏస్ఐ చితంబరయ్య,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది,ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు, కెజిబివి సిబ్బంది మరియు విద్యార్థులు, ఐసిడియస్ అంగన్వాడీ సిబ్బంది,ఐకేపి సిబ్బంది,గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ యువత మంచి చెడులను గమనించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని దేశాన్ని కాపాడి భావి భారత పౌరులుగా ఉండాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రేరేపిత పనలకు ప్రభావితం కాకూడదని అన్నారు. ఆరోగ్యానికి హానికరమైన వాటికి దూరంగా ఉండాలని చెప్పారు.డ్రగ్స్ అనే మహమ్మారిని మొక్కగా ఉన్నప్పుడే తుంచి వేసే ఉద్దేశంతో విద్యార్థులకు యువకులకు అవగాహన



కల్పించి డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డ్రగ్స్ బారినపడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదని అన్నారు. కొంతమంది విద్యార్థునీ విద్యార్థులు తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి జీవితం నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గ్రామ మండల పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు మీకు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని అన్నారు. మీరు తెలియజేసిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమాచారాన్ని తెలపడం వలన సమాజానికి, భావితరాలకు మేలు చేసిన అవుతారని తెలిపారు. ప్రభుత్వం మాదక ద్రవ్యలపై ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని వీరు అనునిత్యం గమనిస్తూ ఉంటారని తెలిపారు. యువత మంచి దారిన నడవాలని పెడతారిన పడరాదని, ఇతరుల మాటలు విని మోసపోరాదని అన్నారు. యువత మంచి చెడులు తెలుసుకొని పెడదారిన పడకుండా ఉండాలని అన్నారు. ఈనాటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోరాదని అన్నారు. ఈనాటి నుండి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.

## నేడు శింగనమల నియోజకవర్గ వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవం

### – ఎన్నికల ముందు చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ" పేరుతో ప్రత్యేక కార్యక్రమం

### – కదలి రావాలని వైసిపి శ్రేణులకు మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ పిలుపు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో, 27వ తేదీన, నియోజకవర్గ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి మరియు జగన్మోహన్ రెడ్డి రూపొందించిన "చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ" పేరుతో కార్యక్రమాలకు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రావాలని మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ కోరారు. సిద్ధరాంపురం రోడ్డుకు వెలుగు కార్యాలయం ఎదురుగా రేపటి రోజు నేడు ఉదయం 10:00 గంటలకు పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుంది. అనంతరం, ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ఎండగడుతూ, "చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ" పేరుతో కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి, అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, సత్యసాయి జిల్లా పార్టీ



అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, అనంతపురం , హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులు బోరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, రెడ్డప్పగారి రమేష్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్తలు, ఎమ్మెల్సీలు, జడ్పీ ఛైర్మన్ పార్టీ ముఖ్య నేతలు హాజరవుతారని డా. సాకే శైలజానాథ్ తెలిపారు.ఈ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని వైఎస్ ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విజిబుల్ పోలీసింగ్ నిర్వహించిన సిఐ మారుతి శంకర్

కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని కొత్తచెరువు మండలం యూపీఐ సీఐ మారుతి శంకర్ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కొత్త చెరువులోని నాలుగు రోడ్ల కూడలి నందు తన సొంత ఖర్చులతో గుంతలను గూర్చి కూడలి నందు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఆటోలు టాక్సీ డ్రైవర్లకు సీఐ మారుతి శంకర్ సూచనలు చేశారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించరాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు 'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' కార్యక్రమం ప్రారంభం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయిలో 'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' అనే కార్యక్రమాన్ని శుక్రవారం బుక్కరాయసముద్రంలో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. చంద్రబాబు ఏడాది పాలనలో ఏ కుటుంబానికి ఎంత నష్టం జరిగిందో వివరించే కార్యక్రమమే 'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' అని తెలిపారు. ఇదే సందర్భంగా బుక్కరాయసముద్రంలో వైసీపీ శింగనమల నియోజకవర్గ కార్యాలయం కూడా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ అనంతపురం జిల్లా కార్యవర్గం, రాష్ట్ర కార్యవర్గంలోని సభ్యులు, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులకు నాయకులు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.

# భగత్ సింగ్ నగర్‌లో ఇంటి వద్దకే రేషన్ పంపిణీ



తాడిపత్రి,మేజర్ న్యూస్:జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ జరగాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భగత్ సింగ్ నగర్ 30 వార్డులో కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున అధికారులతో కలిసి గురువారం వృద్ధులకు , వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటి వద్ద రేషన్ అందుకున్న వికలాంగులు, వృద్ధులు కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.డి.టి మల్లేష్ ప్రసాద్, స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

# తెదేపా క్లస్టర్ కన్వీనర్‌గా మురళి బాబు



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని గౌడన హళ్లి గ్రామపంచాయతీ, జమ్మానిపల్లి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మురళి బాబు ను క్లస్టర్ కన్వీనర్ గా పార్టీ నియమించడం పట్ల నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి క్లస్టర్ కన్వీనర్ గా నియమించడం పట్ల ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కు అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కన్వీనర్ పంపు కొండప్పను సన్మానించిన గ్రామస్తులు



రాప్తాడు మేజర్ న్యూస్: రెండవసారి తెదేపా మండల కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టిన పంపు కొండప్ప ను గ్రామస్తులు గురువారం సన్మానించారు . ఈ సందర్భంగా తిరుపాల్, పామెల్ల నారాయణ , దండు ఇటుకునాలు, గంజి నాగేంద్ర ,ఆది, విశ్వనాథ్ తదితరులు కొండప్పను శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చేస్తానని కొండప్ప తెలిపారు.

# విద్యార్థి విద్యాభివృద్ధిలో తల్లి పాత్రపై వ్యాసరచన పోటీలు



తాడిపత్రి,మేజర్ న్యూస్ : విద్యార్థి విద్యాభివృద్ధిలో తల్లి పాత్ర అనే సారాంశంపై గురువారం విద్యార్థుల కు వ్యాసరచన పోటీలను ఉపాధ్యాయులు పట్టణంలోని టైలర్స్ కాలనీలో ఉన్న ప్రకాశం మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ పోటీల లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు దాదాపు 230 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్య అధికారి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లల కు విద్యలో అభివృద్ధి చెందడానికి తల్లి ప్రత్యేక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతుల మిస్సింగ్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో, జిల్లాలో యువతుల మిస్సింగ్ కేసులు పెరిగిపోవడం ఆందోళనకరమని, వెంటనే పోలీస్ అధికారులు ప్రత్యేక దర్యాప్తులు నిర్వహించి మిస్సింగ్ కేసులను చేదించాలని ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతి ప్రసాద్, ఏ పద్మావతి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో ఇటీవల వరుసగా నమోదవుతున్న యువతుల మిస్సింగ్ ఘటనలు ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టిస్తున్నాయన్నారు. ఇటీవల శ్రీనివాస్ నగర్ కు చెందిన (వయసు 22) యువతి జూన్ 20వ తేదీన బెంగళూరుకు వెళ్తున్నానని చెబుతూ ఇంటి నుంచి బయలుదేరి, ఆ తరువాత నుండి ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ లోకి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని తల్లిదండ్రులు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. గత పది రోజులుగా అనంతపురంలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసులు నమోదు అవుతుండటం ప్రమాదకరమైన పరిణామని,ఇది నగరంలో మహిళల భద్రతపై తీవ్ర అనుమానాలు కలిగిస్తుందన్నారు. మిస్సింగ్ అయిన యువతి లక్ష్మీని తిరిగి ఆచూకీ పట్టే వరకు పోలీస్ శాఖ వేగంగా, సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. మిస్సింగ్ కేసుల వెనుక ఉన్న అసలు కారణాలను బహిర్గతం చేయాలని, ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలపై జరిగే అప్రకటిత దాడులను, ట్రాఫికింగ్ ముఠాలను ఉద్ధరించే దిశగా ప్రభుత్వం, పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై త్వరలోనే జిల్లా ఎస్పీని కలుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు యశోద, జానకి, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి గౌని శారద, సింగనమల నియోజకవర్గం కార్యదర్శి లక్ష్మి దేవి, ఆజ్ బి, గుంటకల్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు సారంబీ ,మామధా ,నాగమ్మ, లీలావతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్ .నిర్మలమురళి, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్.జి.హేమలత, నర్సింగ్ సూపరింటెంట్ నాగమణి ఆధ్వర్యంలో 53 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటరీ వర్కర్స్ 53 మంది మహిళలకు రూ. 15000 ఖర్చుతో 53 మందికి చీర, జాకెట్, తాంబూలం, పసుపు, కుంకుమ, గాజులు, పూలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆషాడమాసం సందర్భంగా వారాహి అమ్మవారి నవరాత్రులు ప్రారంభం. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు ముఖ్యంగా ఆషాఢ మాసంలో ప్రత్యేక శుభ కార్యక్రమాలు, పూజలు, విశేష కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. కాబట్టి బాధ్యతగా ఇవాళ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశామన్నారు. శానిటరీ కార్మికుల వల్లనే ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంటుందని గుర్తు చేశారు. ఇలాంటి వారికి వీలున్న ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ట్రస్ట్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నూర్ శానిటేషన్ మేనేజర్, రాము, మునీశ్వర్ శానిటేషన్ సూపర్వైజర్, సానిటరీ వర్కర్స్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువత బాధ్యతగా నడుచుకోవాలి

## -మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ :యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో మెలగాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. గురువారం కదిరి డిఎస్పి శివన్నారా యణ స్వామి, ఎక్సైం జ్ ఆధ్వర్యం లో విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వి నియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భం గా పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించగా.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజర య్యారు. ర్యాలీలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ తల్లిదం డ్రులు పిల్లల పట్ల ఎన్నో ఆశలు పెట్టి కుంటారని, తల్లిదం డ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. యువత క్రమశిక్షణ మెలగాలని, పిల్లలు మాదగ ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందన్నారు. ఎందరో దేశ నాయ కుల ప్రాణ త్యాగం కారణంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిం దని, యువత ఈ విషయాన్ని గమనించి సరైన మార్గంలో నడ వాలని సూచించారు. కొంతమంది తల్లిదం డ్రులు ఆర్థిక పరిస్థితు ల కారణంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినప్పుడు వారి పిల్లలు ఘర్షణలు, గొడవలు పడకుండా, మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా క్రమశిక్షణ తో మెలి గేలా చూసే బాధ్యత వారిపై ఉంటుంద న్నారు. గత ప్రభుత్వం లో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కారణంగా యువత భవిష్యత్తు ప్రశ్నార్థ కంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నివారణకు కఠిన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియ జేశారు. రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రం గా తీర్చిదిద్ద దానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొ న్నారు.దేశాభివృద్ధికి యూతే కీలకమని, నేడు భారతదేశం ప్రపంచ దేశాలలో నాల్గవ ఆర్థిక దేశంగా నిలవడం జరిగిందని, కారణం యువతేనని తెలియ జేశారు. మత్తుకు బానిస కాకూడదని, తమను, తమ కుటుంబాన్ని, తమ దేశాన్ని దృష్టిలో ఉంచుకొని క్రమశిక్ష ణతో మెలగాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ ఎక్కడైనా వాడుతుంటే కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు డివి నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎక్సైంజ్ పోలీసులు, ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తచెరువు మండలం యువతకు సువర్ణ అవకాశం



కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని యువతకు ఆర్మీ నేవీ ఎయిర్ ఫోర్స్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ నందు ఉద్యోగ అవకాశాలు ఉన్నందువలన వాటిలో నైపుణ్యం పెంచుకోవడానికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడానికి అవసరమైన సహాయ సహకారం అందించడానికి కొత్తచెరువు మండలం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మారుతి శంకర్ యుపిఎస్ వారు ప్రతి రోజు ఉదయం శ్రీ సత్య సాయి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు సదరు కోచింగ్ సంబంధించిన విశేషాలను యువత కు తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నారు కావున అర్హత కలిగిన మండలంలోని యువత ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకి శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ కి వచ్చి ఇన్స్పెక్టర్ గారిచే విలువైన సూచనలు సలహాలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జవాన్



తాడిపత్రి,మేజర్ న్యూస్:తాడిపత్రి మండల పరిధిలోని పులి ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జవాన్ పొలిమేర రమాకాంత్ రెడ్డి అనంతపురం పట్టణంలో జిల్లా ఎస్పీ జగదీష్ ను బుధవారం ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ ఆపరేషన్ సింధూరు విజయవంతంలో మన జిల్లా వాసి రమాకాంత్ రెడ్డి పాల్గొనడం గర్వకారణం అన్నారు. అనంతరం పులిమేర రమాకాంత్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పొలిమేర మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## కబ్జాదారులపై చర్యలు తీసుకోండి



రాయదుర్గం, మేజర్ న్యూస్: కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, చెరువులు, నదులు కావేవి కబ్జాకు అనర్హం అనే చందంగా రాయదుర్గం పట్టణంలో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని , కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీసీవై పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన గురువారం కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. గౌడ లేఅవుట్ కు వెళు దారి పక్కనే ఉన్న కొండ పోరంబోకును సైతం కబ్జాదారులు ఆక్రమించుకుని , ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. గతంలో నిరుపేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను సైతం కబ్జా చేసి, దర్జాగా అమ్ముకుంటున్నారని, ఇందుకు అధికారులు తమవంతు సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. పేదల స్థలాలను ఎవరైనా కబ్జా చేయడం, భయభ్రాంతులకు గురిచేయడం చేస్తే పేద ప్రజల తరపున బీసీవై పార్టీ పోరాటం చేస్తుందని ఆయన ఇంటిస్థలాల యజమానులకు భరోసా ఇచ్చారు. కబ్జాదారుల కోరల్లో చిక్కుకున్న వారు తనను సంప్రదిస్తే, వారికి న్యాయం చేసే వరకు రాజీలేని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

# డ్రగ్స్ మహమ్మారి ఉచ్చులో యువత పడొద్దు

**- మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం సర్వనాశనం - మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు**



రాప్తాడు మేజర్ న్యూస్ : డ్రగ్స్ మహమ్మారి ఉచ్చులో యువత పడొద్దు అని మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు సర్వనాశనం అవుతాయని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు . గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు . .అనంతరం స్థానిక బస్టాండ్ కూడలిలో మానవహారం గా ఏర్పడి మాదకద్రవ్యాల వినియోగంపై అనర్థాలపై నినాదాలు చేశారు ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఎక్కువగా మాదకద్రవ్యాల వినియోగంలో పడి జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారు అని యువత డ్రగ్స్ మాయలో పడకుండా క్రీడల్లో రాణించి సమాజానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రగ్స్ రహిత రాష్ట్రాన్ని నిర్మించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని డ్రగ్స్ మహమారిపై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని అన్నారు ముఖ్యంగా విద్యార్థుల తల్లి దండ్రులు ప్రతిరోజు వారి జీవన శైలిని గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు కఠిన చట్టాలు అమలు చేసి మాదకద్రవ్యాలను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీహర్ష , నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్ , ఎంపీడీవో విజయలక్ష్మి , తాసిల్దార్ విజయ కుమారి, మండల కన్వీనర్ పంపుకొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాల్ , పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ , తెదేపా నాయకులు జూటూరు రామకృష్ణ, తలారి శివ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.